ప్రతిమావత్తతోఽన్తరం తతోఽన్తరమిత్యేవం పూర్వేణ పూర్వేణ సమానముత్తరముత్తరమనాత్మానమాత్మేతి గ్రాహయత్ప్రతిపత్తి సౌకర్యాపేక్షయా సర్వాంతరం ముఖ్యమానందమయమాత్మానము పదిదేశేతి శ్లిష్టతరం యథా అరుంధతీదర్శనే బహ్వీష్వపి తారాస్వ ముఖ్యాసు అరుంధతీషు దర్శితాసు యా అంత్యా ప్రదర్శ్యతే సా ముఖ్యైవారుంధతీ భవతి, ఏవమిహాప్యానందమయస్య సర్వాంతరత్వా

పూర్వపూర్వమున కుత్తరోత్తరమాత్మయని బోధించినది. విషయమును సులభముగ దెలుపగోరి ముందిట్లనాత్మ నాత్మగా బోధించి తరువాత సర్వాంతరము, ముఖ్యమునగు నానందమయ మాత్మ యని శ్రుతి యుపదేశించినదనుట యుక్తతరము. అరుంధతీదర్శనము చేయించునపుడు, అముఖ్యములగు ననేక నక్షత్రముల నరుంధతి యని చూపించినను, చివరకు చూపబడునదియే ముఖ్యమగు నరుంధతి యగుచున్నది. ఈ విధముగ ప్రకృతమునగూడ, సర్వాన్తరమగుటవలన ఆనందమయుడే ముఖ్యమగు ఆత్మ. (2) ముఖ్యమగు ఆత్మకు ప్రియము శిరస్సు మొదలగునవి కలిగియున్నట్లు కల్పించుట సంభవముగాదను ఆక్షేపణకు సమాధాన మేమన, దీనికి పూర్వము చెప్పబడిన విజ్ఞానమయకోశమునుబట్టి అట్లుచెప్పబడినదిగాని స్వాభావసిద్ధమయినదిగాదు. [అనగా ప్రాణమయకోశ మన్నమయకోశముకంటె నాంతరమై మూసలోనిప్రతిమ

శిరఆదికల్పన భావనాసౌకర్యము కొఱకు.

న్ముఖ్యమాత్మత్వం. యత్తు బ్రూషే ప్రియాదీనాం శిరస్త్వాదికల్పనానుపపన్నా ముఖ్యస్యాత్మన ఇత్యతీతానంతరోపాధిజనితా హి సా న స్వాభావికీత్యదోషః. శారీరత్వమప్యానందమయస్యాన్నమయాది శరీరపరంపరయా ప్రదర్శ్యమానత్వాన్న పునస్సాక్షాదేవ శారీరత్వం సంసారివత్. తస్మాదానందమయః పర ఏవాత్మా ।

వలె శిరస్సు మొదలగు నవయవములుగల నన్నమయము నావరించియుండుటచే ప్రాణమయకోశమునకుగూడ శిరఆది కల్పన భావనాసౌకర్యముకొఱకు కల్పింపబడినది. ఈ తీరున మనోమయవిజ్ఞానమయానందమయకోశములకు కూడ మూస లోని ప్రతిమోపమానముచే శిర ఆదులు కల్పింపబడినవిగాని నిజముగా నానందమయునికి ప్రియశిరఆదు లున్నవనియర్థము కాదు.] ఆనందమయుని శరీరత్వముగూడ నన్నమయాదుల శరీరత్వము ననుసరించి పరంపరగా ప్రదర్శింపబడినది. కాని జీవునికివలె ఆనందమయునికి సాక్షాచ్ఛరీరము లేదు. అందువలన ఆనందమయుడు పరమాత్మయే యగుచున్నాడు. 12

అ॥ ఆనందమయశబ్దమునందలి మయట్ప్రత్యయమునకు వికారపరముగ నర్థగ్రహణము చేసి పూర్వపక్షి చేయు వాదము నుత్తరసూత్రమున నిరాకరించుచున్నారు.

వికారశబ్దాన్నేతి చేన్న, ప్రాచుర్యాత్ (13)

పూ. పక్షీ : అత్రాహ — నానందమయః పరమాత్మా
భవితుమర్హతి, కస్మాత్? వికారశబ్దాత్. ప్రకృతివచనాదయ
మన్యశ్శబ్దో వికారవచనస్సమధిగతః ఆనందమయ ఇతి మయటో
వికారార్థత్వాత్, తస్మాదన్నమయాదిశబ్దవద్వికారవిషయ ఏవాయ
మానందమయశబ్ద ఇతి చేత్.।

సిద్ధాంతీ : న ప్రాచుర్యార్థేఽపి మయటః స్మరణాత్.
'తత్ప్రకృతవచనే మయ'డితి (పాణినిసి. 5-4-21) హి ప్రచురతా

బ్రహ్మము నిర్వికారము; ఆనందమయశబ్దమునందలి
మయట్ ప్రత్యయము, వికారశబ్దాత్ = వికారమును తెలియ
చేయు పదమగుటవలన, ఆనందమయుడు న = పరబ్రహ్మము
కానేరడు ఇతిచేత్ = అని అంటిరేని న = అది సరికాదు.
మయట్ ప్రత్యయము, ప్రాచుర్యాత్ = ప్రాచుర్యమునందు
వాడబడుటవలన.

పూ.పక్షి : వికారమును బోధించుశబ్దమువలన ఆనంద
మయుడు పరమాత్మ కాఁగడు. ఆనందమను
అసలుశబ్దమునకు దానికంటె వేరగు వికార
మును చెప్పు మయట్ అను మరియొకశబ్దము
చేర్చబడినది. ప్రత్యయమగు మయట్ శబ్దమునకు వికార
మర్థము. అందువలన అన్నమయాది శబ్దములవలెనే ఆనంద
మయశబ్దము గూడ వికారమును గూర్చియే చెప్పును. ఈ
వాదము సరికాదు.

మయట్ప్రత్యయము ప్రాచుర్యార్థకము

సిద్ధాంతి : మయట్ శబ్దము ప్రాచుర్యమును అనగా విస్తార
మునుగూడ చెప్పును. ప్రకృతిచే తెలియబడు దానియొక్క

యామపి మయట్ స్మర్యతే. యథా 'అన్నమయోऽయం యజ్ఞ ఇత్యన్నప్రచుర ఉచ్యతే. ఏవమానందప్రచురం బ్రహ్మ ఆనంద మయశబ్దేనోచ్యతే. ఆనందప్రచురత్వం చ బ్రహ్మణో మనుష్య త్వాదారభ్యోత్తరస్మిన్నుత్తరస్మిన్ స్థానే శతగుణ ఆనంద ఇత్యుక్త్వా' బ్రహ్మానందస్య నిరతిశయత్వావధారణాత్. తస్మాత్ప్రా చుర్యార్థే మయట్

వికృతిని చెప్పుటయందు మయట్ప్రత్యయ ముపయోగించు నను పాణినిసూత్రమువలన ప్రాచుర్యమునందుగూడ మయట్ ప్రత్యయము వినియోగమగును. "అన్నమయో యజ్ఞః" అను ప్రయోగమునందు మయట్ ప్రత్యయముచే నన్నవికృతి చెప్పబడుచున్నది. ఇట్లే ఆనందవికృతిచే బ్రహ్మ మానంద మయమని చెప్పబడుచున్నది. శ్రుతి మనుష్యానందము మొదలు ఉత్తరోత్తరముగ ఆనందము యొక్క శతగుణాధిక్యమును చెప్పి బ్రహ్మానందముయొక్క నిరతిశయత్వమును స్థిరముచేయు టచే బ్రహ్మము యొక్క ఆనందప్రచురత్వము సిద్ధమగు చున్నది. [బ్రహ్మానందవల్లి అష్టమానువాకమున మనుష్య, మనుష్యగంధర్వ, దేవగంధర్వ, పితృ, ఆజానదేవ, కర్మదేవ, దేవ, ఇంద్ర, బృహస్పతి, ప్రజాపతి, బ్రహ్మల యానందములు పూర్వపూర్వము కంటె నుత్తరోత్తరము నూరుమడుంగు లధికమనియు బ్రహ్మానందము నిరతిశయానందమనియు చెప్ప బడినది.] కనుక మయట్ ప్రత్యయము ప్రాచుర్యార్థమునందు వాడబడుచున్నది. 13

అ॥ మయట్ప్రత్యయమునకు ప్రాచుర్యార్థమును

తద్ధేతువ్యపదేశాచ్చ (14)

ఇతశ్చ ప్రాచుర్యార్థే మయట్. యస్మాదానందహేతుత్వం బ్రహ్మణో. వ్యపదిశతి శ్రుతిః — 'ఏష హ్యేవానందయాతీ'తి ఆనందయతీత్యర్థః. యో హ్యన్యానానందయతి స ప్రచురానంద ఇతి ప్రసిద్ధం భవతి. యథా లోకేఽన్యేషాం ధనికత్వమాపాదయతి స ప్రచురధన ఇతి గమ్యతే తద్వత్. తస్మాత్ప్రాచుర్యార్థేఽపి మయటస్సంభవాదానందమయః పర ఏవాత్మా. ।

చెప్పుటకు మరియొక కారణము దిగువసూత్రమున చెప్పబడుచున్నది.

సకలజీవులకు బ్రహ్మము తత్ హేతువ్యపదేశాత్ చ = ఆనందకారణముగ నుదాహరింపబడుటవలన గూడ మయట్ ప్రత్యయము ప్రాచుర్యార్థకము.

ఈ కారణమువలన గూడ మయట్ప్రత్యయము ప్రాచుర్యార్థమున వాడబడుచున్నది. (4) బ్రహ్మ మానందకారణమని 'ఈ బ్రహ్మము నిశ్చయముగ నితరుల నానందపఱచుచున్నది' యని శ్రుతి చెప్పుచున్నది. ఆనందయాతి యనుశబ్దమున కానందింపచేయుచున్నదని యర్థము. ఇతరుల నానందింపచేయు నతడు స్వయముగ విస్తారమగు నానందము గలవాడగుచున్నాడని లోకప్రసిద్ధము. లోకమునం దితరులను ధనవంతులనుగా చేయువాడు స్వయముగా ప్రచురమగు ధనముగలవాడు కావలెను. ఆరీతిగనే నిచటగూడ గ్రహింపఁదగును. అందువలన మయట్ప్రత్య

బ్రహ్మ ఆనందకారణమగుటచే ప్రాచుర్యార్థము యుక్తము.

మాంత్రవర్ణికమేవ చ గీయతే (15)

ఇతశ్చానందమయః పర ఏవాత్మా, యస్మాత్ 'బ్రహ్మవిదాప్నోతి పర'మిత్యుపక్రమ్య 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' (తై. 2-1) ఇత్యస్మిన్మంత్రే యద్బ్రహ్మ ప్రకృతం సత్యజ్ఞానానంత విశేషణైర్నిర్ధారితం, యస్మాదాకాశాదిక్రమేణ స్థావరజంగమాని భూతాన్యజాయంత, యచ్చ భూతాని సృష్ట్వా తాన్యనుప్రవిశ్య గుహాయామవస్థితం సర్వాంతరం, యస్య విజ్ఞానాయ 'అన్యోఽంతర

యను ప్రాచుర్యార్థమునందుగూడ సంభవించుటవలన ఆనందమయుడు పరమాత్మయే యగుచున్నాడు. 14

అ॥ ఆనందమయుడు పరమాత్మయనుటకు మరియొక కారణమును దెల్పుసూత్రాంతరము నుదాహరించుచున్నారు.

మాంత్రవర్ణికం ఏవ = "బ్రహ్మవిదాప్నోతి పరం" (తై. 2-1) అను మంత్రమునందు వర్ణింపబడిన బ్రహ్మమే తరువాత బ్రాహ్మణమునందుగూడ గీయతే = గానముసేయబడుచున్నది.

ఈ కారణమువలన గూడ ఆనందమయుడు పరమాత్మ యగుచున్నాడు. (5) 'బ్రహ్మవిదుడు పరమును బొందుచున్నాడని' ప్రారంభించి బ్రహ్మము సత్యము, బ్రహ్మము జ్ఞానము, బ్రహ్మమనంతమని చెప్పు మంత్రమునందు ప్రకృతమగు బ్రహ్మమే సత్యము జ్ఞానము ఆనందము అనువిశేషణములచే నిశ్చయింపబడినది. ఏ బ్రహ్మమువలన క్రమముగా నాకాశము, వాయువు, అగ్ని, జలము, పృథివి, ఓషధులు, అన్నము, పురుషుడు మొదలగు స్థావరజంగమములగు భూత

ఆత్మాన్యోఽంతర ఆత్మా' ఇతి ప్రక్రాంతం తన్మంత్రవర్ణికమేవ బ్రహ్మేహ గీయతే — 'అన్యోఽంతర ఆత్మానందమయ' (తై.2-5) ఇతి. మంత్రబ్రాహ్మణయోశ్చైకార్థత్వం యుక్తం అవిరోధాత్, అన్యథా హి ప్రకృతహానాప్రకృతప్రక్రియే స్యాతాం, న చాన్నమ

ఆనందమయుడు బ్రహ్మమగుటకు కారణములు.

ములు బుట్టెనవో ఆ బ్రహ్మమే భూతములను సృజియించి వానియందు తానే ప్రవేశించి బుద్ధిగుహయందు గూఢముగా నుండెను, అతడు సర్వాంతరుడు, అతనిని తెలియఁ జెప్పుటకై అన్నమయ ప్రాణమయ మనోమయవిజ్ఞానమయకోశములు వరుసన పూర్వకోశముకంటె నుత్తరకోశమాంతరమై పూర్వకోశమున కాత్మయగుచున్నదని యుపక్రమింపబడినది. ఈ మంత్రములలో నే బ్రహ్మము చెప్పబడినదో ఆబ్రహ్మమే విజ్ఞానమయునికంటె నాంతరమై యద్దానికి నాత్మభూతమగు నానందమయుమని యిచటగానము చేయబడుచున్నది. [ఇచట బ్రహ్మానందవల్లి ప్రథమానువాకము మొదలు పంచమానువాకాంతమువరకుగల అర్థవిశేషమంతయు సింహావలోకనము చేయబడినది. "బ్రహ్మవిదాప్నోతిపరం" అనునది సూత్రము: దీనిని వివరించు. సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ యనునది మంత్రము "తస్మాద్వా ఏతస్మాత్" అను వాక్యము మొదలు అన్నాత్పురుషః అను వాక్యమువరకుగల గ్రంథము బ్రాహ్మణమనియు చెప్పబడుచున్నది. మంత్రమునకు బ్రాహ్మణము వ్యాఖ్యానభూతమగుచున్నది.] మంత్రబ్రాహ్మణములకు విరోధము లేదుగనుక వానికి నేకార్థకత్వమును చెప్పుట యుక్తమే

యాదిభ్య ఇవానందమయాదన్యోఽంతర ఆత్మాఽభిధీయతే. ఎతన్నిష్ఠైవ చ 'సైషా భార్గవీ వారుణీ విద్యా' (తై. 3-6) 'ఆనందో బ్రహ్మేతి వ్యజానా' దితి. తస్మాదానందమయః పర ఎవాత్మా ।

నేతరోఽనుపపత్తేః (16)

ఇతశ్చానందమయః పర ఎవాత్మా నేతరః. ఇతర ఈశ్వరాదన్యస్సంసారీ జీవ ఇత్యర్థః. న జీవ ఆనందమయశబ్దేనాభి

ధ్యగును. అట్లుకానిచో ప్రకృతమగు ముఖ్య బ్రహ్మమును వదలుటయు, అప్రకృతమగు గౌణబ్రహ్మమును పరిగ్రహించుటయు నను రెండుదోషములు సంభవించును. (6) మఱియు నన్నమయునికి ప్రాణమయుడాత్మ ప్రాణమయునికి మనోమయుడాత్మ మనోమయునికి విజ్ఞానమయుడాత్మ విజ్ఞానమయునికి ఆనందమయుడాత్మయని చెప్పినట్లు ఆనందమయునికి మరియొక ఆత్మను చెప్పియుండలేదు. (7) ఈ విద్య భార్గవీవిద్యయనియు వారుణీవిద్యయనియు "ఆనందము బ్రహ్మమని తెలిసికొనెను" అనియు చెప్పబడినదై యీ బ్రహ్మమునందే సునిష్ఠితమగుచున్నది. కనుక ఆనందమయుడు పరమాత్మయే. 15

అ॥ ఈ యర్థమున మరియొకసూత్రము పఠింపబడుచున్నది.

ఆనందశబ్దవాచ్యుడు ఇతరః = జీవుడు, న = కానేరడు. అనుపపత్తేః = ఆనందమయునికి వినవచ్చెడు ధర్మములు జీవునియందు వర్తింపవుగనుక.

ఈ కారణమువలన గూడ నానందమయుడు పరమా

యతే. కస్మాత్? అనుపపత్తేః. ఆనందమయం హి ప్రకృత్య శ్రూయతే — 'సోఽకామయత బహు స్యాం ప్రజాయేయేతి, స తపోఽతప్యత స తపస్తప్త్వా ఇదగ్ం సర్వమసృజత యదిదం కించ' ఇతి. (తై. 2-6) తత్ర ప్రాక్ఛరీరాద్యుత్పత్తేరభిధ్యానం సృజ్యమానానాం వికారాణాం స్రష్టురవ్యతిరేకస్సర్వవికారసృష్టిశ్చ న పరస్మాదాత్మనోఽన్యత్రోపపద్యతే. ।

త్మయే కావలయునుగాని యితరుడు కానేరడు. (8) ఇతరు డనగా నీశ్వరునికంటె భిన్నుడు సంసారియునగు జీవుడని యర్థము. ఏలనన్న, జీవుని ఆనందమయశబ్దముచే చెప్పుట కసంభవమగుటవలన. ఆనందమయు నుద్దేశించి 'నే ననేకముగ విస్తరించెదనని కోరెను. అతడా లోచనమును చేసెను. ఆలోచనచేసి యీ సమస్తప్రపంచమును మరియే యల్పము కలదో దానిని సృజియించెను.' అని శ్రుతియందు వినవచ్చుచున్నది. సృష్టింపబడు వికారము లన్నిటిని సృజించు కోరిక శరీరము కలుగకముందే కలుగవలయును. సృష్టి తద్వికారములు గూడ స్రష్టకంటె నన్యములు గానేరవు. ఇవి యన్నియు పరమాత్మకంటె నన్యుని యందు సంభవింపవు. [సంసారమంతయు సృష్టిఫలము. సృష్టికి పూర్వము తత్సంబంధమగు కామనాదులు సంభవింపవలెను. అట్టికామన గలవా డానందమయు డని శ్రుతి చెప్పుచున్నది. సృష్ట్యనంతర ముత్పన్నమగు జీవునికి సృష్టికిపూర్వవిషయము

ఆనందమయుని కామనాది ధర్మములు జీవునికి యుండ నేరవు.

భేదవ్యపదేశాచ్చ (17)

ఇతశ్చ నానందమయస్సంసారీ, యస్మాదానందమయాధికారే ‘ రసో వై సః రసగ్గ్ హ్యేవాయం లబ్ధ్వానందీ భవతీ ’తి (తై. 2-7) జీవానందమయౌ భేదేన వ్యపదిశతి. న హి లబ్ధైవ లబ్ధవ్యో భవతి ।

లగు కామనాదులు సంభవీముగావు గనుక జీవు డానందమయుడు గానేరడని భావము.] 16

అ॥ ఆనందమయుడు జీవుడు గాడనుటకు మఱియొక కారణమును రాబోవుసూత్రమున చూపుచున్నారు.

ఆనందమయునికిని జీవునికిని భేదవ్యపదేశాత్ చ = భేదము చెప్పబడుటవలన, ఆనందమయుడు జీవుడు కానేరడు.

జీవానందమయులకు భేదము తెలియుచున్నది.

ఈ కారణమువలన గూడ నానందమయుడు సంసారి కానేరడు. (9) ఆనందమయప్రకరణమున ‘ ఆనందమయుడు ఆనందసారభూతుడు, ఈజీవుడు ఆనందసారమగు బ్రహ్మమును పొంది ఆనందముగలవాడగుచున్నాడు’ అని జీవునికిని ఆనందమయునికిని భేదమును శ్రుతి చెప్పుచున్నది. [ఈ శ్రుతి ఆనందమయుడు పొందబడువాడు జీవు డాతని పొందువాడు అని వివరించుచున్నది. జీవు డానందమయుడయినచో పొందువాడును పొందబడువాడు నొక్కడే కావలసి వచ్చును.] కాని పొందువాడే పొందబడువాడు కానేరడు.

మాధ్యమికః : కథం తర్హ్యాత్మా ఽన్వేష్టవ్యః 'ఆత్మలాభాన్న పరం విద్యతే' ఇతి చ శ్రుతిస్మృతీ. యావతా న లబ్ధైవ లబ్ధవ్యో భవతీత్యుక్తం ? ।

సిద్ధాంతీ : బాఢం. తథాప్యాత్మనోఽపరిచ్యుతాత్మభావస్యైవ సతస్తత్త్వానవబోధనిమిత్తో మిథ్యైవ దేహాదిష్వనాత్మస్వాత్మత్వనిశ్చయో లౌకికో దృష్టః. తేన దేహాదిభూతస్యాత్మనోఽప్యాత్మా ఽనన్విష్టోఽన్వేష్టవ్యోఽలబ్ధో లబ్ధవ్యోఽ శ్రుతశ్శ్రోతవ్యోఽ మతో

మాధ్యమికుడు : అట్లయినచో, ' ఆత్మ అన్వేషింపఁదగినది; ' 'ఆత్మలాభముకంటె నుత్కృష్టమయినదిలేదు' అను వాక్యములు సమంజసము లెట్లగును ? [ఈ రెండువాక్యములలో అన్వేషించువాడును, అన్వేషింపబడునదియు, లాభము పొందువాడును పొందబడునదియు నొకటిగనే గాన్పించుచుండ లబ్ధయు లబ్ధవ్యము నొకటిగనుండవనుట భావ్యముకాదని ప్రశ్నతాత్పర్యము.]

సిద్ధాంతి : ఇందుకు సమాధానము చెప్పబడుచున్నది : మీ ప్రశ్న లెస్సగానున్నది. అయినను నిర్వికారము సద్రూపమునగు నాత్మయొక్క యథార్థము తెలియనికారణమువలన అనాత్మభూతములగు దేహాదులే ఆత్మయను నిశ్చయము లోకమునందు కాన్పించుచున్నది. అందువలన దేహభావమును బొందినయాత్మకు యథార్థమగు నాత్మ వెదుకబడనిది గనుక వెదుకతగినది, పొందబడనిదిగనుక పొందతగినది, వినబడనిది గనుక వినతగినది చింతింపబడనిది గనుక చింతింప

మంతవ్యోఽవిజ్ఞాతో విజ్ఞాతవ్య ఇత్యాదిభేదవ్యపదేశ ఉపపద్యతే. ప్రతిషిధ్యత ఏవ తు పరమార్థతస్సర్వజ్ఞాత్పరమేశ్వరాదన్యో ద్రష్టా శ్రోతా వా 'నాన్యోఽతోఽస్తి ద్రష్టే' (బృహ. 3 - 7 - 23) త్యాదినా పరమేశ్వరస్త్వవిద్యాకల్పితాచ్ఛారీరాత్కర్తుర్భోక్తుర్విజ్ఞానాఖ్యాదన్యః. యథా మాయావినశ్చర్మఖడ్గధరాత్ సూత్రేణాకాశమధిరోహతస్స ఏవ మాయావీ పరమార్థరూపో భూమిష్ఠోఽ

దగినది, తెలియబడనిది గనుక తెలిసికొనదగినది, యను మొదలగు భేదమును చెప్పుట సంభవించుచున్నది. పరమార్థముచే 'ఇతనికంటె మరియొకడు ద్రష్టయగువాడు లేడు' అను మొదలగు శ్రుతులచే, సర్వజ్ఞుడగు పరమేశ్వరుని కంటె అన్యుడగు ద్రష్టగాని శ్రోతగాని లేడని ప్రతిషేధింపబడుచున్నది. పరమేశ్వరు డవిద్యాకల్పితమగు కర్తృత్వము భోక్తృత్వమును బొందిన విజ్ఞానాత్మయని బిలువబడునట్టియు, అవిద్యచే శరీరమునం దభిమానమును బొందినట్టియు జీవునికంటె భిన్నుడగుచున్నాడు. డాలును కత్తినిధరించి త్రాటిమీదుగ నాకాశమునకు ప్రాకిపోవుచున్న ఐంద్రజాలికునికంటె భూమియందు పరమార్థరూపముననున్న మాయావి అన్యుడుగ గాన్పించుచున్నాడు. ఉపాధిపరిచ్ఛిన్నమగు ఘటములోని ఆకాశముకంటె ఉపాధిచే పరిచ్ఛిన్నముకాని మహాకాశము భిన్నముగ గాన్పించుచున్నది. జీవాత్మపరమాత్మలకు గాన్పించుచున్న యీవిధమగు భేదము నాధారముచేసికొనియే 'నేతరోనుప

న్యః. యథా వా ఘటాకాశ్యాపాధిపరిచ్ఛిన్నాదనుపాధిరపరిచ్ఛిన్న ఆకాశోఽన్యః. ఈదృశం చ విజ్ఞానాత్మపరమాత్మభేదమాశ్రిత్య 'నేతరోఽనుపపత్తేర్భేదవ్యపదేశాచ్చే' త్యుక్తమ్. ।

కామాచ్చనానుమానాపేక్షా (18)

ఆనందమయాధికారే చ 'సోఽకామయత బహుస్యాం ప్రజాయేయేతీ'తి (తై. 2-6-) కామయితృత్వనిర్దేశాన్నానుమానిక మపి సాంఖ్యపరికల్పితమచేతనం ప్రధానమానందమయత్వేన కారణత్వేన వా అపేక్షితవ్యం. "ఈక్షతేర్నాశబ్ద" (బ్ర.సూ. 1-1-5) మితి నిరాకృతమపి ప్రధానం పూర్వసూత్రోదాహృతాం కామ

పత్తేః ' "భేదవ్యపదేశాచ్చ" యను పై రెండు సూత్రములు చెప్పబడినవి. 17

అ॥ ఇటుల నన్వయవ్యతిరేకములచే నానందమయుడు జీవుడు కానేరడనియు పరమాత్మయే కావలయుననియు చూపబడినది. రాబోవుసూత్రమున ఆనందమయుడు సాంఖ్యపరికల్పితమగు ప్రధానముగూడ కానేరడని చూపబడుచున్నది.

సోఽకామయత = ఆబ్రహ్మ కోరెను అని కామాత్ = కామన వినబడుటచేత, అనుమాన అపేక్షా చ = ఆనంద మయుడు అనుమానప్రమాణముచే సాంఖ్యులచే నూహింపబడు ప్రధానము కాగల్గదను కోరికగూడ న = లేదు.

(10) " నేను అనేకముగ విస్తరించెదను " అని ఆనందమయునికి కామయితృత్వ మానందమయప్రకరణము

యిత్యృత్వాశ్రుతిమాశ్రిత్య ప్రసంగాత్పునర్నిరాక్రియతే గతిసామాన్య ప్రదర్శనాయ. ।

అస్మిన్నస్య చ తద్యోగం శాస్తి (19)

ఇతశ్చ న ప్రధానే జీవే వా ఆనందమయశబ్దః. యస్మాదస్మిన్నానందమయే ప్రకృతే ఆత్మని ప్రతిబుద్ధస్యాస్య జీవస్య

ఆనందమయుడు ప్రధానము కానేరడు.

నందు నిర్దేశింపబడుటవలన అనుమానప్రమాణముచే నూహింపబడుచున్నట్టియు సాంఖ్యులచే కల్పింపబడినట్టియు అచేతనమయినట్టియు ప్రధానము ఆనందమయుడనిగాని జగత్కారణమనిగాని అపేక్షింపతగదు. "ఈక్షతేర్నాశబ్దం" అను సూత్రమునందు నిరాకరింపబడినను ప్రధానము పూర్వసూత్రమునం దుదాహరింపబడిన "సోఽకామయత" యనుశ్రుతి నాధారముచేసికొని శ్రుతులన్నియు నొక అర్థమునే చెప్పుచున్నవని ప్రదర్శించుటకై తిరిగి యిచట ప్రసంగవశమున నిరాకరింపబడుచున్నది. 18

అ॥ ఆనందమయుడు పరమాత్మేతరమెద్దియు కానేరడనుట కింకొక కారణమును చూపుచున్నారు.

చ = మఱియు, అస్మిన్ = ఈ యానందమయుని యందు అస్య = ఈ జీవునికి తత్ యోగం = అతనిభావమును బొందుటను, శాస్త్రము శాస్తి = నిర్దేశించుచున్నది.

ఈ కారణమువలనగూడ నానందమయశబ్దము ప్రధా

తద్యోగం శాస్తి. తదాత్మనా యోగస్తద్యోగః తద్భావాపత్తిర్ముక్తి రిత్యర్థః. తద్యోగం శాస్తి శాస్త్రం. 'యదా హ్యేవైష ఏతస్మి న్నదృశ్యేఽనిరుక్తేఽనిలయనేఽభయంప్రతిష్ఠాం విందతే అథ సోఽభయం గతో భవతి యదా హ్యేవైష ఏతస్మిన్నుదరమంతరం కురుతే అథ తస్య భయం భవతీ'తి. (తై 2-9) ఏతదుక్తం భవతి—

నమునందుగాని జీవునియందుగాని వర్తింపదు. (11) ప్రకృతమగు జ్ఞానియగుజీవునికి ఆత్మతో యోగమును శాస్త్రము శాసించుచున్నది. ఆతనితో యోగమనగా ఆతనిభావమును

జీవుడాత్మభావమును పొందుచున్నాడు.

అనగా ముక్తిబొందుటయని యర్థము. శాస్త్రము తద్భావాపత్తిని శాసించుచున్నది. ఈ యింద్రియముల కగ్రాహ్యుడు, దేహేంద్రియసంఘాతముకంటె భిన్నుడు, మనోవాగతీతుడు, నిరాధారుడునగు నానందమయునియందు నిర్భయమగు స్థితిని యెప్పుడు పొందుచున్నాడో అప్పుడు అవిద్వాంసుడు అభయమును పొందును. ఎప్పుడీ జీవుడు తనకంటె నానందమయుడు భిన్నుడనుభావము నల్పముగానైనను కలవాడగుచున్నాడో అప్పుడతనికి భయము కలుగును."అని తైత్తిరీయశ్రుతి చెప్పుచున్నది. దీనివలన ఈయానందమయుడు స్వల్పముగానయినను తనకంటె భిన్నుడని తలంచు జీవుడు సంసారభయమునుండి నివృత్తి చెందడు. ఎప్పుడయితే జీవుడాతనియందు తాదాత్మ్య భావముతో నిరంతరముగ నుండునో అపుడు సంసార భయము నుండి నివృత్తిని చెందును అని చెప్పినట్లగుచున్నది. ఆనందమయుడు పరమాత్మయని గ్రహించినపుడే యిట్టిఫలము

యద్యైతస్మిన్నానందమయే అల్పమప్యంతరమతాదాత్మ్యరూపం పశ్యతి తదా సంసారభయాన్న నివర్తతే యదాత్వేతస్మిన్నానందమయే నిరంతరం తాదాత్మ్యేన ప్రతితిష్ఠతి. తదా సంసారభయాన్నివర్తత ఇతి. తచ్చ పరమాత్మపరిగ్రహే ఘటతే న ప్రధాన

సంభవమగును గాని ప్రధానమనిగాని జీవుడనిగాని పరిగ్రహించినపుడు సంభవముగాదు. కనుక ఆనందమయుడు పరమాత్ముయని సుస్థమగుచున్నది.

తా॥ ఆనందశబ్దమనేకశ్రుతులయందు బ్రహ్మపరముగ నుపయోగింపబడుటచేతను (12 సూ) మయట్ప్రత్యయము నకు ప్రాచుర్యార్థముగూడ నుండుటం జేసియు (13,14) ఆనందవల్లి ప్రథమానువాకమున బ్రహ్మమే గానముచేయబడుటచేతను, (15) ఆనందమయధర్మములు జీవునియందు కానరాకుండుటచేతను, (16) జీవానందమయులకు భేదము చెప్పబడుటచేతను, (17) ఆనందమయునికి సంకల్పాదులు వినబడుటచేతను, (18) జీవుడానందమయునితో తాదాత్మ్యమును బొందుటయే మోక్షమని శాస్త్రము చెప్పుటచేతను, (19) ఆనందమయుడు పరమాత్మయే కావలయునుగాని జీవప్రధానములు గానేరవని అన్వయవ్యతిరేకములచే 12–19 సూత్రములయందు సిద్ధముచేయబడినది. జనులచే సత్యమని పరిగణింపబడుచున్న జీవుని నిరసించుట కానందమయుడిచట సూత్రకారునిచే పరిగ్రహింపబడినాడు. అచేతనమగు ప్రధానము జగత్కారణము కానేరదని ఈక్షత్యధికరణమున స్థిరము

పరిగ్రహే జీవపరిగ్రహే వా; తస్మాదానందమయః పరమాత్మేతి సిద్ధమ్. ।

సిద్ధాంతీ : ఇదంత్విహ వక్తవ్యం—'స వా ఏష పురుషోఽన్నరసమయః తస్మాదన్నరసమయాత్ అన్యోఽంతర ఆత్మా ప్రాణమయః తస్మాదన్యోఽంతర ఆత్మా మనోమయః తస్మాదన్యోఽంతర ఆత్మా విజ్ఞానమయః' (తై 2-1-34) ఇతి చ వికారార్థే

చేయబడినను ప్రసంగవశమున నిచటగూడ ప్రస్తావింపబడినది. ఇంతమాత్రముచే జీవపరిధానములను ప్రత్యేకముగ సూత్రకారు లంగీకరించినట్లు తలంపరాదు. ఇంతవరకు నీ యధికరణమున చేయబడిన వ్యాఖ్యానమంతయు వృత్తికారమతము ననుసరించి చేయబడినది. మయట్ప్రత్యయమునకు ప్రాచుర్యార్థమును కల్పించుటయే వృత్తికారమతమునకు ముఖ్యమగు నాధారము. ఈకల్పనము భాష్యకారుల కంగీకారము కాదు. అట్టి కల్పనమును నిరసించి స్వాభిప్రాయానుసారము పై 12-19 సూత్రములను వ్యాఖ్యానించుట కుత్తరగ్రంథమును భాష్యకారులు రచియించిరి.

సిద్ధాంతి : వృత్తికారమతమును గూర్చి యీవిధముగ చెప్పవలసియున్నది. (1) అన్నరసమయునికంటె నన్యమునాంతరమునగు ఆత్మ ప్రాణమయుడగుచున్నాడు; అతనికంటె నన్యుడు ఆంతరమునగు ఆత్మ మనోమయుడు; ఆతనికంటె నన్యుడు ఆంతరమునగు ఆత్మ విజ్ఞానమయుడు; అనువాక్యమునందు వినవచ్చుచున్న మయట్ప్రత్యయము పరంపరకు వికారార్థమును

భాష్యకారుల సమన్వయము.

మయట్ప్రవాహే సత్యానందమయ ఏవ కస్మాదర్ధజరతీన్యాయేన కథమివ మయటః ప్రాచుర్యార్థత్వం బ్రహ్మవిషయత్వం చాశ్రీయత ఇతి. ।

పూర్వపక్షి: మాంత్రవర్ణికబ్రహ్మాధికారాదితి చేత్. ।

సిద్ధాంతి: న. అన్నమయాదీనామపి తర్హి బ్రహ్మత్వప్రసంగః.

పూ.వాదీ: అత్రాహ.—యుక్తమన్నమయాదీనామబ్రహ్మత్వం తస్మాత్తస్మాదాంతరస్యాన్యస్యాన్యస్యాత్మన ఉచ్యమానత్వాత్.

చెప్పి [ఆప్రకరణమునందే వినవచ్చు] ఆనందమయ శబ్దమునందలి మయట్ ప్రత్యయమున కకస్మాత్తుగ ప్రాచుర్యార్థమును గ్రహించుట కెటులశక్యము? అటులచేయుట అర్ధజరతీన్యాయ మగును [కోడియొక్క యర్ధభాగము పాకార్థము అర్ధభాగము ప్రసవార్థము అనగా సగము కోడితినుటకు సగము గ్రుడ్లు పెట్టుటకును కోరుట అర్ధజరతీన్యాయము] ఆనందమయ శబ్దమునందలి మయట్ ప్రత్యయము ప్రాచుర్యార్థమునను బ్రహ్మార్థమునను గూడ నెటుల సంభవించును?

పూర్వపక్షి: బ్రహ్మవిదాప్నోతిపరం అను మంత్రప్రారంభమునగల నీ ప్రకరణము బ్రహ్మప్రకరణమగుటవలన నీయర్థకల్పనము సేయుదగును.

సిద్ధాంతి: (2) ఇట్టి యర్థకల్పనము సరికాదు. ఆపక్షమున అన్నమయాదులకు గూడ బ్రహ్మత్వము చెప్పవలసి వచ్చునుగదా!

పూర్వవాది: ఇందుకు పూర్వవాది యిట్లుసమాధానము చెప్పుచున్నాడు. పూర్వపూర్వమున చెప్పిన అన్నమయాదుల

ఆనందమయాత్తు న కశ్చిదన్యో ఽన్తర ఆత్మోచ్యతే. తేనానంద మయస్య బ్రహ్మత్వం. అన్యథా ప్రకృతహానాప్రకృతప్రక్రియాప్రసంగాదితి ।

సిద్ధాంతీ : అత్రోచ్యతే–యద్యప్యన్నమయాదిభ్య ఇవ ఆనంద మయాదన్యోఽన్తర ఆత్మేతి న శ్రూయతే, తథాపి నానందమయస్య బ్రహ్మత్వం; యత ఆనందమయం ప్రకృత్య శ్రూయతే—‘తస్య ప్రియమేవ శిరః మోదో దక్షిణః పక్షః ప్రమోద ఉత్తరః పక్షః ఆనంద ఆత్మా బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా’ ఇతి. (తై 2-5) తత్ర యద్బ్ర

ఉత్తరోత్తరమున చెప్పిన ప్రాణమయాదు లాంతరములు అన్యములు అని చెప్పుటచే నన్నమయాదులకు బ్రహ్మత్వము చెప్పకుండుట యుక్తమే. ఆనందమయునికన్ననో యాతనికంటె నన్యుడు ఆంతరుడు నగు మఱియొక ఆత్మను చెప్పియుండలేదు కనుక నానందమయుడు బ్రహ్మమనుట యుక్తము. అటుల కానిచో ప్రకృతము [ప్రకరణవిషయము] నగు బ్రహ్మమును వదలుటయు [ప్రకరణవిషయము కాని] అప్రకృతమును గ్రహించుటయు సంభవించును.

ఆనందమయుడు బ్రహ్మము కానేరడు.

సిద్ధాంతి: నిజమే! అన్నమయాదిస్థలములయందు వలె ఆనందమయస్థలమున ఆతనికంటె నన్యము అంతరమునగు మఱియొక బ్రహ్మము వినబడుటలేదు. అయినను, (2) ఆనందమయునికి బ్రహ్మత్వము సిద్ధింప నేరదు. ఏలనన్న! ఆనందమయుని గూర్చి యిట్లు వినవచ్చుచున్నది. ‘ఆనందమయుని

ష్టేహ మంత్రవర్ణే ప్రకృతం 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మే'తి తదిహ 'బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠే'త్యుచ్యతే. తద్విజిజ్ఞాపయిషయైవ అన్నమయాదయ ఆనందమయాంతాః పంచకోశాః కల్ప్యంతే. తత్ర కుతః ప్రకృతహానాప్రకృతప్రక్రియాప్రసంగః

మాధ్యమికః. నన్వానందమయస్యావయవత్వేన 'బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠే' త్యుచ్యతే. 'అన్నమయాదీనామివేవం పుచ్ఛం ప్రతిష్ఠే'త్యాది, తత్ర కథం బ్రహ్మణః స్వప్రధానత్వం శక్యం విజ్ఞాతుం.।

ప్రియము శిరస్సు, మోదము దక్షిణపక్షము, ప్రమోద ముత్తరపక్షము, ఆనందమాత్మ, బ్రహ్మము ప్రతిష్ఠాస్థానము' అని ప్రతిష్ఠాస్థానముగ చెప్పబడిన బ్రహ్మమే సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ యని ప్రథమానువాకమున చెప్పబడినది. [ఇష్టవస్తు దర్శనముచే గలుగు సంతోషము ప్రియము; ఇష్టార్థ లాభముచే గలుగు సంతోషము మోదము. లభ్యమయిన దానియనుభవముచేగలుగు ప్రకృష్టమోదము ప్రమోదము.] అట్టిబ్రహ్మమును తెలియజేయు కోరికచేతనే అన్నమయము మొదలానందమయము వరకుగల పంచకోశములు ప్రస్తావింప బడినవి. అట్టిసందర్భమున ప్రకృతమును పరిత్యజించుటయు, అప్రకృతమును పరిగ్రహించుటయు నెటుల కలుగును?.

మాధ్యమికుడు: 'ఇదం పుచ్ఛం ప్రతిష్ఠా' 'పృథివీ పుచ్ఛం ప్రతిష్ఠా', 'అథర్వాంగిరసః పుచ్ఛం ప్రతిష్ఠా', 'మహః పుచ్ఛం ప్రతిష్ఠా'యని ఆనందమయాదులకు చెప్పినట్లే 'ఆనందమయునికి

సిద్ధాంతీ : ప్రకృతత్వాదితి బ్రూమః ।

మాధ్యమికః : నన్వానందమయావయవత్వేనాపి బ్రహ్మణి విజ్ఞాయమానే న ప్రకృతత్వం హీయతే ఆనందమయస్య బ్రహ్మత్వాదితి ।

సిద్ధాంతీ : అతోఽభిధీయతే—తథాసతి తదేవ బ్రహ్మానందమయః ఆత్మావయవీ తదేవ చ బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠావయవ ఇత్యసామంజస్యం స్యాత్. అన్యతరపరిగ్రహే తు యుక్తం

బ్రహ్మము ప్రతిష్ఠాస్థానమను' వాక్యమున బ్రహ్మ మానందమయుని అవయవముగ చెప్పబడుచున్నది. అట్టిసందర్భమున బ్రహ్మమే ప్రధాన మని యెట్లు చెప్పశక్యము ?.

సిద్ధాంతి : బ్రహ్మము ప్రకరణవిషయ మగుట వలన ముఖ్యమని చెప్పుచున్నాము.

మాధ్యమికుడు : ఆనందమయుడే బ్రహ్మము గనుక బ్రహ్మము నాతనికి అవయవముగా గ్రహించినను ప్రకరణ సందర్భమునకు భంగము లేదు గదా?

సిద్ధాంతి: ఇందుకు సమాధానము చెప్పబడుచున్నది. (3) ఆనందమయుని బ్రహ్మముగా గ్రహించినచో, ఆబ్రహ్మమే బ్రహ్మాత్మయగు ఆనందమయుడు అవయవియు, అదియె

పుచ్ఛబ్రహ్మము ఆనందమయుని అవయవము గాదు

బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా యని చెప్పబడిన అవయవముగూడ నగును. ఒకే ఆనందమయాత్మ అవయవి అవయవముగూడ నగుట విరుద్ధము. సమంజసముగూడ గానేరదు;

బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠేత్యత్రైవ బ్రహ్మనిర్దేశ ఆశ్రయితుం బ్రహ్మశబ్దసంయోగాత్. నానందమయవాక్యే బ్రహ్మశబ్దసంయోగాభావాత్. అపిచ బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠేత్యుక్త్వేదముచ్యతే— 'తదప్యేష శ్లోకో భవతి 'అసన్నేవ స భవతి అసద్బ్రహ్మేతి వేద చేత్ అస్తి బ్రహ్మేతి చేద్వేద సంతమేనం తతోవిదు' రితి (3-2-6) అస్మింశ్చ శ్లోకే అననుకృష్యానందమయం బ్రహ్మణ ఏవ భావాభావవేదనయోర్గుణదోషాభిధానాద్గమ్యతే బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠేత్యత్ర బ్రహ్మణ ఏవ స్వప్రధానత్వమితి. న చానందమయస్యా

[ఆనందమయుడు బ్రహ్మమనిన యెడల అవయవావయవివిభాగము సంభవముగాదు. బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠాయను వాక్యము నంగలి బ్రహ్మమును బ్రహ్మముగా గ్రహించిన అంగమునకు ప్రధానభావము గలుగును.] ఈ రెండింటిలో నేదో యొకదానిని గ్రహించవలసివచ్చినపుడు 'బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా' యని బ్రహ్మశబ్దముతో సంబంధముండుటవలనను, ఆనందమయ వాక్యమునందు బ్రహ్మశబ్దసంయోగము లేకుండుటచేతను, బ్రహ్మమును నిర్దేశించుటకు 'బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా' యను వాక్యము నాధారము చేసికొనుటయే యుక్తము. మఱియు, బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా' అని చెప్పినతరువాత నిట్లు చెప్పబడుచున్నది. 'ఈశ్లోకముగూడ చెప్పబడుచున్నది. ఎవడైనను బ్రహ్మము లేదని తెలిసికొనిన యెడల వాడు స్వయముగా లేనివాడే యగుచున్నాడు; బ్రహ్మమున్నదని తెలిసికొనిన ఆకారణముచే నతనిని సత్పురుషునిగ దెలిసికొనుచున్నారు'. ఈశ్లోకమునందు ఆనందమయునితో సంబంధములేకనే బ్రహ్మము

త్మనో భావాభావశంకా యుక్తా ప్రియమోదాదివిశేషస్య ఆనంద మయస్య సర్వలోకప్రసిద్ధత్వాత్ ।

మాధ్యమికః : కథం పునః స్వప్రధానం సద్బ్రహ్మ ఆనందమయస్య పుచ్ఛత్వేన నిర్దిశ్యతే బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠేతి.

సిద్ధాంతీ : నైష దోషః. పుచ్ఛవత్పుచ్ఛం ప్రతిష్ఠా పరాయణం ఏకనీడం లౌకికస్యానందజాతస్య బ్రహ్మానంద ఇత్యేతదనేన వివక్ష్యతే నావయవత్వం. 'ఏతస్యైవానందస్యాన్యాని భూతాని మాత్రాముపజీవంతీ' తి. (బృహ 4-3-32) శ్రుత్యంతరాత్. అపి

యొక్క యునికిమాత్రము దెలిసికొనుటవలన గలుగు గుణదోషములు చెప్పబడుచున్నవి. కనుక బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా యనువాక్యమునందు బ్రహ్మమునకే స్వప్రధానత్వమును అనగా స్వార్థముననే ప్రాధాన్యమును గలిగియున్నాడనుట సమంజసము. ఆనందమయాత్మ ఉన్నదా లేదా యను శంకయుక్తము గాదు. (4) ఆనందమయుని ప్రియమోదాది విశేషానుభవము సర్వలోకప్రసిద్ధము.

మాధ్యమికుడు : బ్రహ్మమును స్వార్థముననే ముఖ్యముగా గ్రహింప, అయ్యది ఆనందమయునికి ప్రతిష్ఠాభూతమగు పుచ్ఛస్థానమని యేల నిర్దేశింపబడుచున్నది?

సిద్ధాంతి : ఇది తప్పుకాదు. (5) పుచ్ఛమువలె నున్నది గనుక పుచ్ఛమని చెప్పబడుచున్నది. [పుచ్ఛమన స్థిరముగ కూర్చుండుట కాధారమగు పృష్ఠభాగము. ప్రాణులకు పుచ్ఛమువలె

చానందమయస్య బ్రహ్మత్వే ప్రియాద్యవయవత్వేన సవిశేషం బ్రహ్మాభ్యుపగంతవ్యం. నిర్విశేషం తు బ్రహ్మ వాక్యశేషే శ్రూయతే వాఙ్మనసయోరగోచరత్వాభిధానాత్. 'యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ ఆనందం బ్రహ్మణో విద్వాన్ న బిభేతి కుతశ్చ' నేతి (తై 2-9) అపిచ ఆనందప్రచుర ఇత్యుక్తే దుఃఖాల్పీయస్త్వమపి గమ్యతే. ప్రాచుర్యస్య లోకే ప్రతియోగ్యల్ప

బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠాయను వాక్యార్థము

ఆనందమయుని స్థితికి బ్రహ్మ మాధారమగుటచే పుచ్ఛమని చెప్పబడుచున్నది.] ప్రతిష్ఠ యన ఆశ్రయము అనగా నుత్కృష్టమగు ఉనికి స్థానము. లౌకికానందసందోహముల కన్నిటికి బ్రహ్మ మొక్కటియె ఆశ్రయస్థానమని యాశబ్దము చెప్పుచున్నదికాని ఆనందమయునికి అవయవమని చెప్పుటలేదు. 'ఈబ్రహ్మానందముయొక్క ఒక లేశము నాశ్రయించి ఇతరభూతములు జీవించుచున్నవి' అని మరియొక శ్రుతి గలదు. [అనగా విషయముల నాధారముజేసికొని యనుభవింపబడు ఆనందములన్నియు బ్రహ్మానందముయొక్క లేశములని తాత్పర్యము.] (6) మఱియు, ఆనందమయుడు బ్రహ్మమే యయిన ఆనందమయునికి ప్రియమోదాదులుండుటచే బ్రహ్మానందము సవిశేషమనగా మఱియొక వస్తువు నాధారము చేసికొనినది యని యంగీకరింపవలసివచ్చును. బ్రహ్మము వాక్కునకును మనస్సునకు నగోచరమని చెప్పబడుటచే నిర్విశేషమని వినవచ్చుచున్నది. 'ఏబ్రహ్మమును బొందలేక మనస్సుతోగూడ వాక్కులు వెనుకకు మరలుచున్నవో అట్టిబ్రహ్మముయొక్క స్వరూపమగు

త్వాపేక్షత్వాత్. తథా చ సతి 'యత్ర నాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి స భూమే' తి. (ఛాం24-1) భూమ్ని బ్రహ్మణి తద్వ్యతిరిక్తాభావశ్రుతిరుపరుధ్యేత. ప్రతిశరీరం చ ప్రియాదిభేదాదానందమయస్య భిన్నత్వం. బ్రహ్మ తు న ప్రతిశరీరం భిద్యతే 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ'. (తై 2-1)

బ్రహ్మానందము నిర్విశేషము

ఆనందమును తెలిసికొనిన బ్రహ్మజ్ఞాని దేనివలనను భయమునుజెందడని" శ్రుతి చెప్పుచున్నది. సవిశేషమగు నానందము వస్త్వంతర నిరపేక్షము. ప్రియమోదాది విశేషానందము ప్రియవస్తు లాభాలాభముల నపేక్షించును. సవిశేషమగు నానందము సత్యజ్ఞానానంతలక్షితమగు బ్రహ్మము కానేరదు. ఇంతియకాదు (7) ఆనందమయుడు

ప్రాచుర్యార్థముచే గలుగువిప్రతిపత్తులు.

ఆనందవిస్తృతి గలవాడని మయట్ప్రత్యయమున కర్థము కల్పించినచో, నచట స్వల్పదుఃఖమున్నటులగూడ తెలియుచున్నది. లోకమునందు ప్రాచుర్యమును చెప్పినపుడు దానివిరోధి అల్పముగా నయిన నుండినట్లు సూచింపబడుచున్నది. అట్లయినచో, నెచట రెండవదానిని చూడడో, రెండవదానిని వినడో రెండవదానిని తెలిసికొనడో అట్టియాత్మయే భూమమని భూమశబ్దముచే చెప్పబడు బ్రహ్మమునకు వ్యతిరిక్తమెద్దియు లేదని బోధించు శ్రుతి నిరర్థకమగును. (8) వివిధ శరీరములనుబట్టి ప్రియమోదములు భిన్నములగుటచే, వానియందుం డానందమయులుగూడ భిన్నులు అనేకులు కావలసివచ్చును. బ్రహ్మమన్ననో శరీరములనుబట్టి భిన్నులగుటలేదు. 'సత్యం జ్ఞాన

త్యానంత్యశ్రుతేః. ఏకో దేవస్సర్వభూతేషు గూఢస్సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మే' తి. (శ్వే6-11) శ్రుత్యంతరాత్ ।

న చానందమయస్యాభ్యాసశ్శ్రూయతే ప్రాతిపదికార్థమాత్రమేవ హి సర్వత్రాభ్యస్యతే—రసో వై సః రసగ్ం హ్యేవాయం లబ్ధ్వానందీ భవతి కో హ్యేవాన్యాత్కః ప్రాణ్యాత్ 'యదేష

మనంత' మని బ్రహ్మమునకు దేశకాలవస్తువుభేదముచే నపరిచ్ఛిన్నత్వము యనంతత్వము శ్రుతియందు వినవచ్చుచున్నది. బ్రహ్మమొక్కటియే సర్వభూతములయందు నిగూఢముగను, సర్వవ్యాపకముగను, సర్వభూతముల కంతరాత్మగనున్నదియని మరియొకశ్రుతి చెప్పుచున్నది. [ఇందువలన బ్రహ్మముయొక్క నానాత్వము తోసిబుచ్చబడుచున్నది.]

అ॥ ఆనందమయుడే బ్రహ్మమని పలుమరు చెప్పబడు వృత్తికారవాదము నిరసింపబడుచున్నది.

ఆనందమయ శబ్దము పలుమరు వినబడుట లేదు.

(9) తరువాత శ్రుతి ఆనందమయుని పలుమరు చెప్పుటలేదు. ఆనందమయశబ్దములోని ప్రాతిపదికయగు ఆనందమును మాత్రమన్ని స్థలములయందు శ్రుతి తరచుగా చెప్పుచున్నది. బ్రహ్మమే రసము; ఈజీవుడానందరసమును బొంది ఆనందము గలవాడగుచున్నాడు"; బ్రహ్మమే ఆనందముకాని యెడల ఎవ్వడపానచేష్టను చేయును? ఎవ్వడు ప్రాణనచేష్టను జేయును? ఇదియే ఆనందముయొక్క విచారణ అగుచున్నది." "బ్రహ్మముయొక్క ఆనందమును పొంది బ్రహ్మజ్ఞాని దేనివలనను

ఆకాశ ఆనందో న స్యాత్ నైషానందస్య మీమాగ్ంసా భవతి ఆనందం బ్రహ్మణో విద్వాన్ న బిభేతి కుతశ్చ'నేతి (తై 2-7-89) 'ఆనందో బ్రహ్మేతి వ్యజానా' దితి చ. (తై 3-6) యది చానంద మయశబ్దస్య బ్రహ్మవిషయత్వం నిశ్చితం భవేత్తత ఉత్తరేష్వా నందమాత్రప్రయోగేష్వప్యానందమయాభ్యాసః కల్ప్యేత. న త్వానందమయస్య బ్రహ్మత్వమస్తి ప్రియశిరస్త్వాది హేతుభిరిత్య వోచామ. తస్మాచ్ఛ్రుత్యంతరే 'విజ్ఞానమానందం బ్రహ్మే' (బృహ 3-9 28) త్యానందప్రాతిపదికస్య బ్రహ్మణి ప్రయోగదర్శ

భయమును జెందడు". "ఆనందమే బ్రహ్మమని దెలిసికొనెను" అని శ్రుతులయందిటుల ఆనందశబ్దము తరుచు వినబడుచున్నది గాని ఆనందమయశబ్దము వినబడుటలేదు. ఆనందమయుడు బ్రహ్మమని నిశ్చితమయినయెడల ఉత్తరగ్రంథమున తరుచు ప్రయోగింపబడు ఆనందమాత్ర శబ్దములన్నియు పదేపదే ఆనందమయుని గూర్చి చెప్పుచున్నవని యర్థకల్పనము చేసిన చేయవచ్చును. (10) కాని ఆనందమయుడు ప్రియమోదాదులను శిరస్సు మొదలగు నవయవములను కలిగియుండుటచే బ్రహ్మముగానేరడని చెప్పియున్నాము. అందువలన విజ్ఞానము ఆనందము బ్రహ్మమగుచున్నది యను శ్రుతియందు ప్రాతిపదికయగుఆనందశబ్ధము బ్రహ్మపరముగ వాడబడుటచేతను 'ఈ హార్దాకాశమునందలి బ్రహ్మ మానందము కానిచో' నను స్థలమునందు బ్రహ్మమునుగూర్చి చెప్పు ఆనందశబ్దము ఆనందమయుని దరుచుగ చెప్పుపదముగాదని గ్రహింపనగును.

నాత్ 'యదేష ఆకాశ ఆనందో న స్యా' దితి బ్రహ్మవిషయః ప్రయోగో న త్వానందమయాభ్యాస ఇత్యవగంతవ్యం।

యస్త్వయం మయడంతస్యైవానందశబ్దస్యాభ్యాసః 'ఏతమానందమయమాత్మానముపసంక్రామతీ'తి. (తై 2-8) న తస్య బ్రహ్మవిషయత్వమస్తి వికారాత్మనామేవాన్నమయాదీనామనాత్మనాముపసంక్రమితవ్యానాం ప్రవాహే పఠితత్వాత్ ।

పూ.పక్షీ : నన్వానందమయస్యోపసంక్రమితవ్యస్యాన్నమయాదివదబ్రహ్మత్వే సతి నైవ విదుషో బ్రహ్మప్రాప్తిః ఫలం నిర్దిష్టం భవేత్. ।

అ॥ తైత్తిరీయము 2.8 అనువాకమున సంక్రమణ ప్రకరణమున కాన్పించుచున్న "ఆనందమయముపసంక్రామతి" యనుచోట వినబడు ఆనందమయశబ్ద మభ్యాసమును తెలియజేయుట లేదా యనుప్రశ్నమునకు సమాధానము చెప్పుచున్నారు.

(11) బ్రహ్మవిదుడయినవాఁడీలోకములనుదాటి అన్నమయాత్మ ప్రాణమయాత్మ మనోమయాత్మ విజ్ఞానమయాత్మల సంక్రమించి 'యీ ఆనందమయాత్మ నుపసంక్రమించును' అని వినబడుచున్న ఆనందమయశబ్ద పునరుక్తికి నేమందురన వికారస్వరూపములు అనాత్మలు సంక్రమణవిషయములు నగు నన్నమయాదుల ప్రవాహమున కాన్పించుచున్న ఆనందమయుడుకూడ బ్రహ్మము కానేరదు.

పూ.పక్షి : ఉపసంక్రమణమునకు యోగ్యుడగు నానంద

సిద్ధాంతీ : నైష దోషః. ఆనందమయోపసంక్రమణనిర్దేశేనైవ విదుషః పుచ్ఛప్రతిష్ఠాభూతబ్రహ్మప్రాప్తేర్నిర్దిష్టత్వాత్ 'తదప్యేష శ్లోకో భవతి యతో వాచోనివర్తంత' ఇత్యాదినా చ ప్రపంచ్యమానత్వాత్. యత్త్వానందమయసన్నిధానే'సో౽కామయత బహుస్యాం ప్రజాయేయేతీ' తీయం శ్రుతిరుదాహృతా. సా 'బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠే'త్యనేన సన్నిహితతరేణ బ్రహ్మణా సంబధ్యమానా నానందమయుడన్నమయాదులవలెనే బ్రహ్మము కానిచో సంక్రమణ ఫలము బ్రహ్మప్రాప్తి యని నిర్దేశింపబడక పోవలయునుగదా!

సిద్ధాంతి: ఇది దోషముకాదు. (12) పుచ్ఛమువలె ప్రతిష్ఠాభూతమగు బ్రహ్మప్రాప్తియె ఫలమని ఆనందమయోపసంక్రమణ శబ్దముచే నిరూపింపపడుచున్నది. ఈ యర్థము 'వాక్కులు దేనినుండి మరలివచ్చుచున్నవో' యనువాక్యమునందు విస్తరింపబడినది [ఇట్టుల ఆనందమయునిగూర్చి తృతీయానువాకమున చెప్పినతరువాతి షష్ఠానువాకమున] ఆనందమయునికి సంనిహితముగ "తానే విస్తరించవలయు నని యాతడు కోరెను" అను శ్రుతివాక్యము కాన్పించుచున్నది. ఈ వాక్యము "బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా యనువాక్యమునకు సన్నిహితతరముగ నున్నది. బ్రహ్మశబ్దమునకు సంబంధించుచు ఆనందమయుడు బ్రహ్మమే యనిబోధించుచున్నది. [ముందు ఆనందమయశ్రుతి, తరువాత పుచ్ఛబ్రహ్మశ్రుతి, తరువాత "సో౽కామయతశ్రుతి వినవచ్చుచున్నవి. సో౽కామయతశ్రుతి పుచ్ఛబ్రహ్మశ్రుతికి సన్నిహితతరమై ఆశ్రుతియందలి సః అను

మయస్య బ్రహ్మతాం బోధయతి తదపేక్షత్వాచ్చోత్తరగ్రంథస్య 'రసో వై సః' ఇత్యాదేరానందమయవిషయతా।

మాధ్యమికః : నను 'సో౽కామయతే' తి బ్రహ్మణి పుల్లింగనిర్దేశో నోపపద్యతే।

సిద్ధాంతీ: నాయం దోషః 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూత' ఇత్యత్ర పుల్లింగేనాప్యాత్మశబ్దేన బ్రహ్మణః ప్రకృతత్వాత్. యా తు 'భార్గవీ వారుణీ విద్యా ఆనందో బ్రహ్మేతి వ్యజానా'దితి తస్యాం మయడశ్రవణాత్ ప్రియశిరస్త్వాద్యశ్రవణాచ్చ

శబ్దముచే బోధితమగు బ్రహ్మమును పరామర్శించుచున్నది గాని దూరముగానున్న ఆనందమయుని పరామర్శించుట లేదు.] "రసో వై సః" మొదలగు తరువాత గ్రంథముగూడ పుచ్ఛబ్రహ్మశ్రుతితో సమన్వయమగుచున్నదిగావున నిచట బ్రహ్మపద మానందమయుని బోధింపదు.

మాధ్యమికుడు : "సో౽కామయత" అనుచోటి సః యనుపదము పుంలింగముగనుక[నపుంసకలింగమగు] బ్రహ్మను పరామర్శింపదు. [పుంలింగమగు నానందమయునిమాత్రమే పరామర్శించును]

సిద్ధాంతి : ఇదియు నొకదోషముకాదు. (18) ఏలనన్న 'ఆ యీ ఆత్మవలన ఆకాశము సముత్పన్న మగుచున్నదను' వాక్యమునందు పుంలింగమగు ఆత్మశబ్దముచేత వెనుక చెప్పబడిన నపుంసక బ్రహ్మము ప్రకృతముగ పరామర్శింపబడుచున్నది. ఆనందము బ్రహ్మమని తెలిసికొనెనని చెప్పబడిన

యుక్తమానందస్య బ్రహ్మత్వం. తస్మాదణుమాత్రమపి విశేష మనాశ్రిత్య. న స్వత ఏవ ప్రియశిరస్త్వాది బ్రహ్మణ ఉపప ద్యతే, న చేహ సవిశేషం బ్రహ్మ ప్రతిపిపాదయిషితం వాఙ్మనసగో చరాతిక్రమణశ్రుతేః. తస్మాదన్నమయాదిష్వివానందమయేఽపి వికారార్థ ఏవ మయడ్విజ్ఞేయో న ప్రాచుర్యార్థః ।

సూత్రాణి త్వేవం వ్యాఖ్యేయాని ।

భార్గవీవారుణీ విద్యయందు మయట్ప్రత్యయము వినబడుట లేదు. ప్రియశిరస్త్వాదులుగూడ వినబడుటలేదు. కనుక ఆనం దమె బ్రహ్మమనుట యుక్తము. అందువల్లన నెంతిస్వల్పముగా నయిన్ను నేవిశేషముతో సంబంధములేక (నిర్విషయమగు) బ్రహ్మ మునకు స్వయముగా ప్రియశిరస్త్వాదులు పొసగనేరవు. ఈ బ్రహ్మవల్లీ ప్రకరణమునగల విశేషసంబంధము బ్రహ్మమును బోధించుటలేదు. అట్లు కానిచో బ్రహ్మము మనోవాక్కుల కతీతమని బోధించు శ్రుతి నతిక్రమించిన దోషము కలుగును. అందువలన అన్నమయాదుల యందువలెనే ఆనందమయము నందలి మయట్ప్రత్యయమును వికారార్థమునందె గ్రహింపవల యునుగాని ప్రాచుర్యార్థమునందు గ్రహింపరాదు.

అ॥ ఇట్లు మయట్ప్రత్యయమునకు ప్రాచుర్యార్థకత్వ మున ప్రవృత్తమయిన ఆనందమయాధికరణము నెనిమిది సూత్రముల యర్థసమన్వయమును తోసిబుచ్చి వానికి స్వాభి ప్రేతమగు నర్థమును వివరించుచున్నారు.

ఆనందమయాధికరణములోని యెనిమిది సూత్రములు (12-19) ఈ విధముగ వ్యాఖ్యానము చేయతగును—[విషయ

ఆనందమయోఽభ్యాసాత్ (12)

'బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠే'త్యత్ర కిమానందమయస్యావయవత్వేన వివక్ష్యతే బ్రహ్మ, ఉత స్వప్రధానత్వేనేతి. పుచ్ఛ

గ్రహణ సౌకర్యార్థము పై యెనిమిది సూత్రములు క్రమముగ భాష్యకారాభిప్రాయానుసారము ప్రత్యేక ప్రత్యేకముగ వ్యాఖ్యానింపబడుచున్నవి.]

భాష్యకారుల ప్రకారము విషయ విశయ పూర్వపక్షములు

'బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా' యను వాక్యమునందు బ్రహ్మ మానందమయునికి అవయవముగా చెప్పబడుచున్నదా? లేక స్వార్థమునందే ప్రధానముగా చెప్పబడుచున్నదా? యని సంశయము గలుగుచుండ పుచ్ఛశబ్ద మానందమయునికి అవయవముగానే గ్రహించతగునని పూర్వపక్షము సంప్రాప్తమగుచుండ 'ఆనందమయోఽభ్యాసాత్' అనుసూత్రముచే సమాధానము చెప్పబడుచున్నది. ఆనందమయుడు విజ్ఞానమయునికి ఆత్మయగుచున్నాడు అను ప్రకరణమునందు వినబడుచున్న బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠాయను వాక్యములోని బ్రహ్మశబ్దము స్వార్థము ప్రధానముగాగల బ్రహ్మము నే యుపదేశించుచున్నదిగాని ఆనందమయుని యుపదేశించుటలేదు. ఏలనన (1) బ్రహ్మశబ్దము తిరిగి వచియింపబడుచున్నది గనుక 'అసన్నేవ భవతి' యను నిగమన శ్లోకమునందు కేవల బ్రహ్మమే తిరిగి చెప్పబడుచున్నది.

శబ్దాదవయవత్వేనేతి ప్రాప్తే ఇదముచ్యతే- ఆనందమయో ఽభ్యాసాత్. ఆనందమయ ఆత్మేత్యత్ర బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠేతి స్వప్ర

[ఆనందమయాధికరణారంభమున వృత్తికారమతమును బట్టి విషయ విశయ పూర్వపక్షోత్తరము లుదాహరింపబడినవి.

వృత్తికార భాష్యకార మతభేదము

అన్యోఽన్తర ఆత్మాఽఽనందమయః అను వాక్యమునందు వినబడుచున్న ఆనందమయశబ్దమున కర్థనిర్వచనము కొఱకీయధికరణము సూత్రకారులచే రచియింపబడినదని వృత్తికారులు తలంచి మయట్ ప్రత్యయమును ప్రాచుర్యార్థమున గ్రహించి ఆనందమయుడు బ్రహ్మము కావలయునని యర్థకల్పన చేసిరి. వెంటనే వినబడుచున్న పుచ్ఛబ్రహ్మ మానందమయునికి అవయవమగుచున్నదని యర్థసమన్వయము చేసిరి. ఆనందమయాధికరణము బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా యనువాక్యమునందు వినబడుచున్న బ్రహ్మశబ్దముయొక్క అర్థనిర్వచనార్థ ముద్దేశింపబడుచున్నదని తలంచి భాష్యకారులు వృత్తికార మతనిరసన పూర్వకముగ స్వాభిప్రేతమగు నర్థమును ప్రదర్శించిరి. 'బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా' యను చోట వినబడు బ్రహ్మశబ్దము స్వార్థమునందు ప్రధానముగ వాడబడినదిగాని ఆనందమయునికి అవయవముగ చెప్పబడుట లేదనియు అసన్నేవ స భవతి యను నిగమన శ్లోకమున తిరిగి వాడబడిన బ్రహ్మశబ్ద మీయర్థమును సిద్ధము చేయుచున్నదనియు భాష్యకార తాత్పర్యము. అట్లైనచో నధికరణమునందలి ప్రధానసూత్రము ఆనందమయోఽభ్యాసాత్తని యుండుటకు బదులు బ్రహ్మ

ధానమేవ బ్రహ్మోపదిశ్యతే, అభ్యాసాత్ ' అసన్నేవ స భవతి ' భ్యాసాత్తని యుండవలయునుగదా యను సందేహము గలుగుచున్నది.

ఈ సందేహనివారణకొఱకు మరొక్కమారు బ్రహ్మవల్ల్యర్థమును సింహావలోకనము చేయతగును. ముముక్షువునకు బ్రహ్మజ్ఞానమునం దాశలూర అధికారిసాధనఫలపురస్సరముగ బ్రహ్మజ్ఞాని బ్రహ్మమే యగుచున్నాడని శ్రుతి మున్ముందు బోధించి యద్దాని స్వరూపతటస్థ లక్షణముల నిరూపించినది. తరువాత హార్దాకాశమును చూపించి యాస్థలమున నపరోక్షముగ ననుభూతమగు ఆత్మయు పరోక్షముగ వినబడు బ్రహ్మయు నొక్కటియె యని బ్రహ్మాత్మల నైక్యమును దెలియ చెప్పినది. పంచకోశము లాత్మయని తలంచు నజ్ఞానియొక్క భ్రమనివారణము చేసినగాని హార్దాకాశమున బ్రహ్మను దర్శింప శక్యముగాదని దలంచి పురుషోత్పత్తిని వివరించి తరువాత సాధకుని అనాత్మలగు పంచకోశములను క్రమముగ నొకదానితరువాత నొకదానిని దాటించి యంతిమమగు ఆనందమయకోశమున ప్రవేశపెట్టి బ్రహ్మము ప్రతిష్ఠాస్థానమని యుపదేశించినది. ప్రతిష్ఠాస్థానమగు నీబ్రహ్మమునే "అసన్నేవ భవతి" యనుశ్లోకమునందు బ్రహ్మశబ్దాభ్యాసముచే నిగమనము చేసినది. ఇట్లు నిరూపింపబడిన బ్రహ్మమే యానందమయుని పుచ్ఛముగను ప్రతిష్ఠగను బేర్కొనబడుచున్నదా లేక యీబ్రహ్మశబ్దముచే మఱియొకరెవరయినను చెప్పబడు

ఆనందమయ శబ్ద ప్రయోగ తాత్పర్యము

త్యస్మిన్నిగమనశ్లోకే బ్రహ్మణ ఏవ కేవలస్యాభ్యస్యమానత్వాత్ ।

దుగా యను సందేహము గలుగుచున్నది. మరియు ఆనంద మీమాంస మొదలగు నితరస్థలములయందు కేవలబ్రహ్మశబ్ద మెనిమిదిపర్యాయములు వినవచ్చుచున్నది. కనుక సూత్రకారులు బ్రహ్మాభ్యాసాత్తని సూత్రరచన చేసినచో నచట వినవచ్చు బ్రహ్మశబ్దము బ్రహ్మపుచ్ఛంప్రతిష్ఠా యనువాక్యమునందలి పుచ్ఛబ్రహ్మమును చెప్పుచున్నదా? లేక ఆనందమీమాంసాది స్థలాంతరముల నుదాహరింపబడిన బ్రహ్మను చెప్పుచున్నదా? యను సందేహము కలుగుచున్నది. ఇట్టి విప్రతిపత్తిని తొలగించి స్వాభీప్సిత విషయవాక్యమును సూచించుట కత్యంతసన్నిహితముగానున్న ఆనందమయశబ్దము నుపలక్షణముగా గ్రహించి ఆనందమయోఽభ్యాసాత్తని సూత్రరచనను జేసిరి.

భాష్యకార వ్యాఖ్యానుసారముగ నీసూత్రమునకు 'బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా' యనునది విషయవాక్యమగుచున్నది. ఈ వాక్యమునందలి బ్రహ్మ మానందమయునికి అవయవముగా చెప్పబడుచున్నదా లేక స్వప్రధానముగా చెప్పబడుచున్నదా యనిసంశయము. అవయవముగా చెప్పబడుచున్నదని పూర్వపక్షము. స్వప్రధానముగా చెప్పబడుచున్నదని సిద్ధాంతము. ఈసందర్భమున ప్రదర్శింపదగిన ప్రతిపక్ష నిరసనపూర్వకమగు శాస్త్రార్థమంతయు 'ఇదంత్వివాహవక్తవ్యం' అనువాక్యముఖమున చెప్పి తరువాత భాష్యకారులు స్వాభిప్రాయానుసారమగు సూత్రార్థముమాత్రము వివరించిరి.]

వికారశబ్దాన్నేతి చేన్న ప్రాచుర్యాత్ (13)

వికారశబ్దేనావయవశబ్దోఽభిప్రేతః. పుచ్ఛమిత్యవయవశబ్దాన్న స్వప్రధానత్వం బ్రహ్మణ ఇతి యదుక్తం తస్య పరిహారో

అ॥ ఈవిధమున ఆనందమయోఽభ్యాసాత్ అనుసూత్రమున కర్థమును ప్రదర్శించి తరువాత సూత్రార్థమును చెప్పుచున్నారు.

వికారశబ్దాత్ = వికార మనగా నవయవమును బోధించు పుచ్ఛశబ్దమువలన ఆనందమయుడు బ్రహ్మము కాదంటి వేని న = అది సరికాదు. ఏలనన్న ప్రాచుర్యాత్ = ప్రాచుర్య పద మవయవపరముగ గ్రహింపరానిదగుటవలన.

(2) ['వికారశబ్దాన్నేతి చేన్న ప్రాచుర్యాత్' అను పదురెండవ సూత్రమునందలి] వికారశబ్దమునకు అవయవశబ్ద మభిప్రాయము. పుచ్ఛమను అవయవశబ్దముచేత బ్రహ్మమునకు స్వార్థమునందు ప్రాధాన్యము లేదని పూర్వపక్షిచేత చెప్పబడిన వాదమునకు పరిహారము చెప్పవలసియున్నది. ఇచటనిట్లు చెప్పబడుచున్నది. ఇది యొకదోషము కాదు. ప్రాచుర్యమువలనగూడ నవయవశబ్దమున కవయవార్థము యుక్తిసహమగుచున్నది. ప్రాచుర్యమన సాదృశ్యము. అవయవప్రాయమునందు అవయవమని చెప్పబడుచున్నది. [బ్రహ్మము పుచ్ఛమువంటిదియని చెప్పవలసి

ప్రాచుర్యమునకు సాదృశ్యమని యర్థము గ్రహించవలెను.

వక్తవ్యః. అత్రోచ్యతే. నాయం దోషః, ప్రాచుర్యాదప్యవయవ శబ్దోపపత్తేః. ప్రాచుర్యం ప్రాయాపత్తిరవయవప్రాయే వచన మిత్యర్థః. అన్నమయాదీనాం హి శిర ఆదిషు పుచ్ఛాంతేషు అవ యవేషూక్తేషు ఆనందమయస్యాపి శిరఆదీన్యవయవాంతరా

వచ్చినపుడు పుచ్ఛమేయని చెప్పబడినది. పూర్వానువాకముల యందు] అన్నమయాదులకు శిరస్సుమొదలు పుచ్ఛముపరకు గల యవయవములు చెప్పబడుచుండగా ఆనందమయునకు గూడ శిరస్సుమొదలగు నితరావయవములను చెప్పి ,అవయవ సాదృశ్యముచే బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా. యని శ్రుతి చెప్పి నది. కాని నిజముగా నవయవము లున్నవని చెప్పగోరి యట్లు చెప్పలేదు. ఏకారణముచే బ్రహ్మశబ్దాభ్యాసముచే బ్రహ్మ మునకు స్వప్రధానత్వము చెప్పబడినదో ఆకారణముచేతనే పుచ్ఛశబ్దమునకు పుచ్ఛప్రాయమని యర్థము సమర్థింపనగును.

[అన్నమయాది పంచకోశముల పూర్వపూర్వకోశ మున కుత్తరోత్తరకోశ మాత్మయని ఉపాసించుటచే పూర్వ పూర్వకోశమునందలి యాత్మత్వబుద్ధిని తొలగించు ప్రక్రియ బ్రహ్మవల్లియం దనుసరింపబడినది. ఉపాసనమున కాలంబన మవసరము. పూర్వకాండకుశలులగు వైదికోత్తములకు పరి చితమగు చయనమునందలి యిష్టకనిర్మితమగు పక్ష్యాకారము నాలంబనముగా గ్రహించి పక్షికిగల పంచావయవసామ్య మిచట నన్నమయాది 'పంచకోశములకు కల్పింపబడినది. నిజ ముగా నన్నమయాదికోశములకు శిర ఆది అవయవము లున్నవని తాత్పర్యముకాదు. అన్నమయకోశమునకు శరీర

ణ్యుక్త్వా అవయవప్రాయాపత్త్యా 'బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠే' త్యాహ నావయవవివక్షయా; యత్కారణమభ్యాసాదితి స్వప్రధానత్వం బ్రహ్మణస్సమర్థితం ।

మధ్యభాగము పుచ్ఛము వంటిదని చెప్పుటకుబదులు మధ్యభాగము పుచ్ఛమే యని చెప్పబడినది. ఈయర్థముననే ప్రాణమయకోశమునకు పృథివి పుచ్ఛమనియు మనోమయకోశమునకు అథర్వాంగిరమంత్రములు పుచ్ఛమనియు, విజ్ఞానమయకోశమునకు మహత్తత్త్వము పుచ్ఛమనియు, ఆనందమయకోశమునకు బ్రహ్మము పుచ్ఛమనియు చెప్పబడినది. నిజముగా నన్నమయాదికోశములకు, శరీరమధ్యభాగము, పృథివి, అథర్వాంగిరసమంత్రములు, మహత్తత్త్వములు పుచ్ఛములుగా నేరవు. వీనికన్నిటికిని పురుషవిధత్వమును కల్పించుటయందు పురుషావయవములలో నొకటియగు పుచ్ఛముతో సదృశమయిన యొక అంగము కల్పింపబడినది. అటులనే ఆనందమయుడగు పురుషునకుగూడ బ్రహ్మము ప్రతిష్ఠాస్థానమగుచున్నదని తాత్పర్యము. నిగమనశ్లోక'మునందు బ్రహ్మశబ్దము తిరిగి వాడబడుటచే పుచ్ఛబ్రహ్మము స్వార్థమునందే ప్రధానముగ వాడబడినదని నిశ్చయింపబడుచున్నది. అందువలన పుచ్ఛశబ్దము సాక్షాదవయవార్థమునగాక సాదృశ్యార్థమున గ్రహింపవలయును.]

అ॥ అటుపిమ్మట తరువాతసూత్రమున కర్థసమన్వయము చేయబడుచున్నది.

తద్ధేతువ్యపదేశాచ్చ (14)

సర్వస్య హి వికారజాతస్య సానందమయస్య కారణత్వేన బ్రహ్మ వ్యపదిశ్యతే 'ఇదగ్ సర్వమసృజత యదిదం కించే'తి, (తై 2 6) న చ కారణం సద్బ్రహ్మ స్వవికారస్యానందమయస్య ముఖ్యయా వృత్త్యా అవయవ ఉపపద్యతే।

అపరాణ్యపి సూత్రాణి యథాసంభవం పుచ్ఛవాక్య

తత్ హేతు వ్యపదేశాత్ చ = తస్య = వికారజాత మగు నానందమయునికి హేతు = కారణముగ వ్యపదేశాత్ చ = బ్రహ్మము నిర్దేశింపబడుటవలనగూడ నానందమయుడు బ్రహ్మ మగుచున్నాడు.

ఆనందమయునితోఁ గూడినవికారజాతమున కంతకును బ్రహ్మము కారణమని 'కాన్పించునది యంతయు మరి యింకేమికలదో అది అంతయుగూడ నతడు సృజియించెను' అని శ్రుతి చెప్పుచున్నది. కారణభూతమగు బ్రహ్మము స్వవికారమగు ఆనందమయునికి ముఖ్యార్థముచే అవయవము కానేరదు. [బ్రహ్మమువలన ఆనందమయుడు పుట్టుచున్నాడు కనుక బ్రహ్మ మానందమయునికి అవయవము కానేరదనిభావము.]

మిగిలిన సూత్రములుగూడ పుచ్ఛబ్రహ్మవాక్యముచే నిర్దిష్టమైన స్వార్థప్రధానమగు బ్రహ్మముగూర్చి చెప్పుచున్నటుల గ్రహింపదగును.

[ఆనందమయుడు బ్రహ్మము కాదు, బ్రహ్మపుచ్ఛం

నిర్దిష్టస్యైవ బ్రహ్మణ ఉపపాదకాని ద్రష్టవ్యాని ।

భాష్యకారులయర్థ సంగ్రహణం.

అనుస్థలమున వినబడు బ్రహ్మశబ్దము స్వార్థప్రధానముగ గ్రహింపబడవలయునుగాని అవయవార్థమున గ్రహింపరాదు. స్వప్రధానమగు బ్రహ్మ మానందమయునికి శరీరమునకు పుచ్ఛమువలె ప్రతిష్ఠాస్థానము బ్రహ్మముచే సృజియింపబడుటచే ఆనందమయుడు ఆనందసదృశుడేగాని ఆనందము కాదని 12–14 సూత్రముల కర్థసమన్వయము చేసి యాతీరుననే మిగిలిన సూత్రములకుగూడ నర్థసమన్వయము చేయవలయునని భాష్యకారులు దిక్ప్రదర్శనము చేసిరి. ఆమార్గముననుసరించి యా సూత్రముల కర్థము వ్రాయబడుచున్నది.

మాంత్రవర్ణికమేవ చ గీయతే (15)

బ్రహ్మవిదాప్నోతి పరం అను మొదలుగాగల మంత్రములచే వర్ణింపబడిన బ్రహ్మమే బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా యనుచోటగూడ గానము చేయబడుచున్నది.

నేతరోఽనుపపత్తేః (16)

వివ॥ అనుపపత్తేః "సోఽకామయత, బహుస్యాం ప్రజాయేయ" ఇత్యాదిశ్రుతులయందు వినబడు బ్రహ్మధర్మము లితరునియందు అనగా ఆనందమయునియందు వినబడకుండుటచే ఇతరః = ఆనందమయుడు బ్రహ్మము న = కానేరదు.

భేదవ్యపదేశాచ్చ (17)

రసో వై సః రసగ్ం హ్యేవాయం లబ్ధ్వాఽఽనందీ భవతి యనుశ్రుతియందు జీవబ్రహ్మలకు భేదవ్యపదేశాత్ = లబ్ధ, లబ్ధవ్యములను భేదము చెప్పబడుటచే, జీవుడు బ్రహ్మముగాడు.

కామాచ్చ నానుమానాపేక్షా (18)

కామాత్, చ = సోఽకామయత అనువాక్యమునందు కోరిక వినవచ్చుటచేతగూడ అనుమాన అపేక్షా— అనుమానప్రమాణముచే నూహింపబడు ప్రధానము బ్రహ్మమగునను ఆశ న = లేదు.

అస్మిన్నస్య చ తద్యోగం శాస్తి (19)

అస్మిన్ = ఈబ్రహ్మమునందు అస్య = ఈజీవునికి తత్ యోగం = అతనిభావమును బొందుటను అనగాముక్తుడగుటను శాస్తి = శాస్త్రము శాసించుచున్నది.

అధికరణార్థ సంగ్రహము. వృత్తికారమతమును వివరించు 12–19 సూత్రముల యర్థము పందొమ్మిదియవ సూత్రవ్యాఖ్యానాంతమున సంగ్రహింపబడినది. ఇచట భాష్యకార్య మత వివరణము సంక్షేపింపబడుచున్నది. అన్నమయాదులకు వలెనే ఆనందమయునికి మరియొక బ్రహ్మ ముదాహరింపబడనంత మాత్రముచే నానందమయుడు బ్రహ్మమన శక్యముకాదు. అచటి మయట్ ప్రత్యయమునకు ప్రాచుర్యార్థము బ్రహ్మార్థము గూడ నొక్కమారుగ చెప్పవీలులేదు. ప్రకరణ

విషయమగు బ్రహ్మమును వివరించుటకై అన్నమయాదులకువలెనే ఆనందమయునకు గూడ నుదాహరింపబడుచున్నాడు. బ్రహ్మము ఆనందమయునికి పుచ్ఛమని చెప్పబడుటచే ఆనందమయుడు బ్రహ్మము కానేరడు. ఆపక్షమున అవయవి అవయవము రెండు నొకటే కావలసివచ్చును. బ్రహ్మమును దెలిసికొనినవాడు సత్పురుషు డగునను వాక్యము ఆనందమయునితో సంబంధించుటలేదు. కనుక బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా యనువాక్యమునందు బ్రహ్మము స్వతంత్రముగా చెప్పబడుచున్నదుగాని ఆనందమయునితో సంబంధించి చెప్పబడుటలేదు. ఆనందమయుడు ప్రియమోదాదులకు భోక్తయగుచున్నాడు. సర్వలౌకికానందములకు బ్రహ్మము ఆశ్రయస్థానమని పుచ్ఛశబ్దార్థము. ఆనందమయుని యానందము సవిశేషము, బ్రహ్మానందము నిర్విశేషము. ప్రాచుర్యశబ్దార్థమగు విస్తృతియందు దుఃఖసమ్మిశ్రణముగూడ తెలియుచున్నది. అపుడు బ్రహ్మమునకద్వితీయత్వభంగము కలుగును. ఆనందమయు లనేకులు. ఆనందము పలుమఱు చెప్పబడుచున్నదిగాని ఆనందమయుడు పలుమఱు చెప్పబడుటలేదు. బ్రహ్మమునకు శిరస్సు మొదలగు నవయవము లుండనేరవు. సంక్రమణ శ్రుతియందలి ఆనందమయశబ్దము బ్రహ్మపరము. సంక్రమణఫలము బ్రహ్మావాప్తియని చెప్పబడుచున్నది. బ్రహ్మపుచ్ఛశ్రుతి సోఽకామయత యనుశ్రుతికి సన్నిహితతరముగ నుండుటచే నిచటి బ్రహ్మశబ్దము పరబ్రహ్మపరము కావలెను. రసో వై సః అనుశ్రుతిగూడ నీయర్థమునే బలపరుచుచున్నది. బ్రహ్మము

పుంలింగముచేతగూడ శ్రుతులయందు పరామర్శింపబడు చున్నది.

బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా యనునది యీయధికరణము నకు విషయవాక్యము. ఇచట వినవచ్చు బ్రహ్మశబ్దము స్వార్థ మునందు వాడబడినదా? ఆనందమయునికి అవయవముగ వాడబడుచున్నదాయని సంశయము. స్వార్థమునందు వాడబడు చున్నది యని సిద్ధాంతము. బ్రహ్మశబ్దము పలుమఱు విన వచ్చుచున్నది. ప్రాచుర్యమనయనపరముగ గ్రహింపతగును. అన్నమయాదులకువలెనే ఆనందమయునికిగూడ పురుషవిధత్వ ము పానన ముకొరకు కల్పింపబడుచున్నది. పుచ్ఛమువంటిది యనుటకుబదులు పుచ్ఛమేయని వర్ణింపబడినది. ఆనందమయు నితోగూడిన వికారజాతమున కంతకును బ్రహ్మము కారణ ముగ చెప్పబడుచున్నది. ప్రకరణారంభమునం దుదాహరింప బడిన బ్రహ్మమే విషయవాక్యమునందు పలుకరించబడు చున్నది. కామనాది ధర్మములు ఆనందమయునియందు వినబడు టలేదు. బ్రహ్మమునందు వినవచ్చుచున్నవి. బ్రహ్మభావముచే జీవుడు ముక్తుడగుచున్నటుల శ్రుతిపల్కుచున్నది. కనుక పుచ్ఛవాక్యమునందలి బ్రహ్మశబ్దము పరబ్రహ్మపరము.

(7) అంతరధికరణము సూ. (20-21)

అంతరధికరణము

అ॥ బ్రహ్మము సోపాధికము నిరుపాధికమని ద్వివిధము, సోపాధికమవిద్యావస్థయందుపాస్యము, నిరుపాధికము స్వార్థమున జ్ఞేయమని ఆనందమయాధికరణమున వివరింపబడినది. నిరుపాధిక బ్రహ్మమును దెలిసికొనుటకు పంచకోశము లుపాయములుగ చూపబడినవి. సోపాధికరూపముగూడ బ్రహ్మము కంటె భిన్నము కాదని, యీఅధికరణమున ప్రదర్శింపబడు చున్నది.

విషయవాక్యము - అథ ఏషో ఉన్తరాదిత్యే హిరణ్మయః పురుషః ' మొదలగువాక్యములు. (ఛాం. 1-6-7-7).

విశయము - ఇచట వినవచ్చు పురుషుడు కర్మోపాసనాతిశయముచే నుత్కర్షనొందిన జీవవిశేషమా ? లేక, పరమేశ్వరుడా యని.

పూర్వపక్షము - జీవవిశేష మీ పురుషుడు.

సిద్ధాంతము - పరమేశ్వరుడు.

అవలోకనీయములగు శ్రుతివాక్యములు :—

ఛాందో 1-6-7-7; కాఠక 1-3-15; ఛాం 7-24-1; ఛాం 1-7-6; బృ 4-4-22; ఛాం 8-7-1; ఛాం 3-14-2; బృ 3-7-8.

అన్తస్తద్ధర్మోపదేశాత్ (20)

ఇదమామ్నాయతే—''అథ య ఏషోఽన్తరాదిత్యే హిరణ్మయః పురుషో దృశ్యతే హిరణ్యశ్మశ్రుర్హిరణ్యకేశ ఆప్రణ ఖాత్సర్వ ఏవసువర్ణస్తస్య యథా కప్యాసం పుండరీకామేవమక్షిణీ. తస్యోదితి నామ, సఏష సర్వేభ్యః పాప్మభ్యః ఉదిత ఉదేతి హవై సర్వేభ్యః పాప్మభ్యోయ ఏవం వేదే' త్యధిదైవతం (ఛాం1-6-7-8) అథాధ్యాత్మమపి —'అథ య ఏషోఽన్తరక్షిణి పురుషో దృశ్యత' (ఛాం.1-7-1-5) ఇత్యాది.— తత్ర సంశయః.కిం విద్యాకర్మాతిశయ వశాత్ప్రాప్తోత్కర్షః కశ్చిత్సంసారీ సూర్యమండలే చక్షుషి చ ఉపాస్యత్వేన శ్రూయతే, కిం వా నిత్యసిద్ధః పరమేశ్వర ఇతి ।

అన్తః = విషయవాక్యమునందలి అన్తఃశబ్దబోధితుడగు పురుషుడు పరమేశ్వరుడు, తత్ ధర్మ ఉపదేశాత్ = పరమేశ్వరునియొక్క అపహతపాప్మత్వాది ధర్మము లాపురుషునియం దుపదేశింపబడుటవలన —

ఛాందోగ్య 1-6-6-7 మంత్రములయం దిట్లు పఠింపబడుచున్నది. " ఆదిత్యమండలమధ్యమునందు జ్యోతిర్మయుడును బంగారువర్ణముగల మీసములు తలవెంట్రుకలు గల వాడును నఖాగ్రపర్యంతము బంగారువర్ణముగలిగి శాస్త్రమునందు సుప్రసిద్ధుడునగునే పురుషుడు కనుపించుచున్నాడో " మర్కటపృష్ఠముతో దుల్యమగు రక్తిమతోగూడి కమలములనుబోలు నేత్రములుగల అనగా సద్యోవికసితములగు కమ

పూ.పక్షి: కిం తావత్ప్రాప్తం? సంసారీతి. కుతః? రూపవత్త్వశ్రవణాత్. ఆదిత్యపురుషే తావద్ధిరణ్యశ్మశ్రురిత్యాదిరూపముదాహృతం.

లములనుబోలిన రక్తిమచే దీపించు నయనములు ఎవనికిగలవో అట్టిపురుషుడు సమస్త పాపములనుండి దాటి పైకిబోవువాడగుటచే 'ఉత్' అను పేరుగలవాడగుచున్నాడు. ఇట్లతనిని దెలిసికొనినవాడుకూడ సమస్తపాపములనుండి దాటిపోవును. ఇది దేవతావిషయమగు నుద్గీథస్వరూపము. "తరువాత నధ్యాత్మోపాసనాస్వరూపము చెప్పబడుచున్నది. నేత్రమునందే పురుషుడు సుప్రసిద్ధముగ చూడబడుచున్నాడో ఆ పురుషుడే ఋగ్వేదము, సామవేదము. ఆ పురుషుడే ఉక్థము; ఆపురుషుడే యజుర్వేదము; ఆ పురుషుడే బ్రహ్మము; ఆదిత్యమండలాంతర్వర్తియగు పురుషునకు హిరణ్మయాదికమగు నే రూపము కలదో ఆరూపమే యీ పురుషుని రూపము. [అనగా ఆదిత్యమండలాంతర్వర్తియగు పురుషుడును చాక్షుష పురుషుడు నొకటియే యగుచున్నారు. స్థానభేదముచే వీరు భిన్నులను నాశంక యుండనవసరము లేదు.] సూర్యమండలము నందును

నేత్రగోళకమునందును గాన్పించుచు నుపాస్యమగు ఉత్ అను పురుషుడు కర్మోపాసనాతిశయముచే నుత్కర్షను చెందిన యొకానొక జీవవిశేషమా లేక, నిత్యము సిద్ధమునగు బ్రహ్మమా యనుసంశయ మిచట గలుగుచున్నది.

పూ.పక్షి: ఇపుడేమి సంప్రాప్తమయినదనియడుగ నతడు

అక్షిపురుషేఽపి తదేవాతిదేశేన ప్రాప్యతే‘తస్యైతస్య తదేవ రూపం యదముష్య రూప’మితి. న చ పరమేశ్వరస్య రూపవత్త్వం యుక్తం ‘అశబ్దమస్పర్శమరూపమవ్యయ’మితి(కాఠ1 3-15)శ్రుతేః. ఆధారత్వశ్రవణాచ్చ ‘య ఏషోఽన్తరాదిత్యే య ఏషోఽన్తరక్షిణీ’తి. న హ్యనాధారస్య స్వమహిమప్రతిష్ఠస్య సర్వవ్యాపినః పరమేశ్వరస్యాధార ఉపదిశ్యేత. ‘స భగవః కస్మిన్ ప్రతిష్ఠిత’ఇతి ‘స్వేమహిమ్నీ’తి (ఛాం7-24-1) ‘ఆకాశవత్సర్వగతశ్చ నిత్యః’ ఇతి చ.

విషయవాక్య పురుషుడు సంసారి.

సంసారియె యగుచున్నాడు. ఏలనన (1) అతడు రూపముగలిగి యున్నట్లు చెప్పబడుచున్నాడు. ఆదిత్యపురుషునియందయితే హిరణ్యశ్మశ్రువులు మొదలగురూపముదాహరింపబడుచున్నది. సూర్యమండలాంతర్వర్తియగు పురుషునికి యే రూపమో చాక్షుషపురుషునికిగూడ నదేరూపమని రూపనిష్పత్తిచేయబడుచుండుటచే నక్షిపురుషునకుగూడ నారూపమే సంప్రాప్తమగుచున్నది. (2) పరమేశ్వరునికి రూపముండుట యుక్తముగాదు. అతడు శబ్దము లేనివాడు, స్పర్శము లేనివాడు, రూపము లేనివాడు, వికారము లేనివాడు అని శ్రుతి చెప్పుచున్నది. ఆదిత్యమండలమునం దెవడు గలడో, నేత్రములయం దెవడు గలడో యని(3) అతనికి ఆశ్రయముకూడ వినబడుచున్నది. ఆధారము లేనివాడు తనమహిమయందే ప్రతిష్ఠితుడు. సర్వవ్యాపియునగు పరమేశ్వరునికి ఆధారముపదేశించుట సరికాదు హేభగవన్, ఆపరమేశ్వరుడు దేనియందున్నాడు అనినారదుడు ప్రశ్నింప తన

శ్రుతీ భవతః. ఐశ్వర్యమర్యాదాశ్రుతేశ్చ. 'స ఏష యే చాముష్మాత్పరాంచో లోకాస్తేషాం చేష్టే దేవకామానాం చే' (ఛాందో. 1-6-8) త్యాదిత్యపురుషస్యైశ్వర్యమర్యాదా 'స ఏష యే చైతస్మాదర్వాంచో లోకాస్తేషాం చేష్టే మనుష్యకామానాం చే' (ఛాందో. 1-7-6) త్యక్షిపురుషస్య. న చ పరమేశ్వరస్య మర్యాదావదైశ్వర్యం యుక్తం. 'ఏష సర్వేశ్వర ఏష భూతాధిపతిరేష భూతపాల ఏష సేతుర్విధరణ ఏషాం లోకానామసంభేదాయే' (బృ4-4-22) త్యవిశేషశ్రుతేః. తస్మాన్నాక్ష్యాదిత్యయోరంతః పరమేశ్వరః ।

మహిమయందే యున్నాడనికూడ సనత్కుమారుడు సమాధానము చెప్పెను. అతడాకాశమువలె సర్వగతుడు నిత్యుడు అని చెప్పు రెండు శ్రుతులుగలవు. మఱియు శ్రుతి యతని ఐశ్వర్యమునకు మేరను చెప్పుచున్నది. ఆయీ 'ఉత్' అను పేరుగల పురుషుడు ఈసూర్యునికంటెను పైన ఏలోకములు గలవో వానికిని, ఆలోకములను పాలించు దేవతలు కోరు ఫలములకును అధిపతి అయియున్నాడు అని అదిత్యపురుషుని ఐశ్వర్యమునకు హద్దు చెప్పబడుచున్నది. అటులనే ఈకంటియందలి పురుషుడీ సూర్యునికంటె క్రిందివియగు ఏ లోకములు గలవో వానికిని మనుజులు కోరు ఫలములకును అధిపతియగుచున్నాడు అని చాక్షుష పురుషునియొక్క ఐశ్వర్యమునకు మేర చెప్పబడుచున్నది. పరమేశ్వరుని ఐశ్వర్యము మేరగలిగియున్నట్లు చెప్పుట యుక్తముగాదు. ఏలనన "ఇతడు సర్వేశ్వరుడు, ఇతడు భూతాధిపతి; ఇతడు భూతపాలుడు; ఇతడీలోకముల హద్దులు సాంకర్యము చెందకుండునటుల నిలుపునట్టి సేతువగు

సిద్ధాంతీ : ఇత్యేవం ప్రాప్తే బ్రూమః. 'అంతస్తద్ధర్మోపదేశా దిత్. 'యఏషోఽంతరాదిత్యే య ఏషోఽంతరక్షిణీ'తి చ శ్రూయమాణః పురుషః పరమేశ్వర ఏవ న సంసారీ. కుతః? తద్ధర్మోపదేశాత్. తస్య హి పరమేశ్వరస్య ధర్మా ఇహోపదిష్టాః. తద్యథా—'తస్యోదితి నామే'తి శ్రావయిత్వా 'తస్యాదిత్యపురుషస్య నామ 'స ఏష సర్వేభ్యః పాప్మభ్యః ఉదిత' ఇతి సర్వపాప్మాపగమేన నిర్వక్తి. తదేవ చ కృతనిర్వచనం వామాక్షిపురుషస్యాప్యతిదిశతి 'యన్నామ తన్నామే'తి. సర్వపాప్మాపగమశ్చ పరమాత్మన ఏవశ్రూయతే.'య

చున్నాడని సామాన్య శ్రుతి వినవచ్చుచున్నది. కనుక సూర్య మండలమునందును నేత్రములయందునుగల పురుషుడు పరమేశ్వరుడు కానేరడు.

సిద్ధాంతము : ఇట్లు పూర్వపక్షము సంప్రాప్తముకాగా అన్తస్తద్ధర్మోపదేశాత్తను సూత్రముచే సమాధానమును

"ధర్మోపదేశాత్" అనుశబ్దార్థము.

చెప్పుచున్నాము. "ఆదిత్యమండలమునందేపురుషుడు గలడో" "నేత్రములయందేపురుషుడు గలడో" యనియు వినబడుచున్న పురుషుడు పరమేశ్వరుడే కాని సంసారిగాడు. ఏలయన (1) ఆపరమేశ్వరుని ధర్మములిచట నుపదేశింపబడుచున్నవి. అదియెట్లన, శ్రుతి ఉత్ అని ఆదిత్యపురుషుని పేరును వినిపించి 'అతడు సమస్తపాపములను దాటినవాడని' అతనికి సర్వపాపరాహిత్యము చెప్పుచున్నది. ఇట్లుచేయబడిన నిర్వచనమే 'ఆదిత్యమండలమునందలి పురుషునినామమే చాక్షుషపురుషుని నామము' అనగా నతనినామముగూడ ఉత్తనియె శ్రుతిచెప్పు

ఆత్మాఽపహతపాప్మే'త్యాదౌ. (ఛా.8-7-1) తథా 'చాక్షుషే పురుషే 'సైవ ఋక్తత్సామ తదుక్థం తద్యజుస్తద్బ్రహ్మే'త్యృక్సామాద్యాత్మకతాం నిర్ధారయతి. సాచ పరమేశ్వరస్యోపపద్యతే సర్వకారణత్వాత్ సర్వాత్మకత్వోపపత్తేః. పృథివ్యగ్న్యాద్యాత్మకే చాధిదైవతమృక్సామే వాక్ప్రాణాద్యాత్మకే చాధ్యాత్మమనుక్రమ్యాహ-'తస్య ఋక్చ సామచ గేష్ణౌ తౌ గేష్ణా'వితి. తచ్చ సర్వాత్మకత్వే సత్యేవోపపద్యతే. 'తద్య ఇమే వీణాయాం గాయంత్యేతం త్వేవ తే గాయంతి తస్మాత్తే ధనసనయ' (ఛాం1-7-6) ఇతి చ లౌకికేష్వపి గానేషు అస్యైవ గీయమానత్వం దర్శయతి. తచ్చ పరమేశ్వరపరి

చున్నది. పరమాత్మ యొకడే సర్వపాపరహితుడని వినవచ్చుచున్నది. "ఆత్మ యనువాడు సర్వపాపముల తొలగినవాడు" అనుమొదలగు వాక్యములు కాన్పించుచున్నవి. అదేవిధముగ 'అతడే ఋక్కు అతడే సామ, ఉక్థము యజుస్సు, బ్రహ్మ' మను వాక్యముచే చాక్షుషపురుష ఋక్సామాది స్వరూపము నిర్ధారణచేయబడుచున్నది. పరమేశ్వరుడు సర్వకారణమగుటచే సర్వాత్మత్వ మతనికి పొసగుచున్నది. కనుక ఋక్సామాద్యాత్మక స్వరూపమతనికి సంభవించును. దేవతావిషయమగు సూర్యునియందున్న పురుషునకు పృథివి అగ్ని మొదలగునవి స్వరూపముగాగల ఋక్సామములను, దేహావిషయమగు చాక్షుషపురుషునకు వాక్కు ప్రాణము మొదలగునవి రూపమగు ఋక్సామములను చెప్పి సౌరమండలపురుషునికి ఋక్సామలు పిక్కలనియు, సౌరమండలపురుషునికి యేవి పిక్కలో అవియె చాక్షుషపురుషునికిని పిక్కలని చెప్పుచున్నది.

గ్రిహ ఏవ ఘటతే. "యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవవా, తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోఽంశసంభవ" మితి (10-41) భగవద్గీతాదర్శనాత్. లోకకామేశితృత్వమపి నిరంకుశం శ్రూయమాణం పరమేశ్వరం గమయతి।

ఇది సర్వాత్మకు మాత్రమే సంభవము (2) "వీణాగానము చేయువారీ పరమేశ్వరునే గానముచేయుచున్నారు. అతని వలన ధనలాభమును బొందుచున్నారు." అని లోకమునం దీపురుషుడే గానముచేయ బడుచున్నాడు. పరమేశ్వరుడీచోట విషయమని గ్రహించినపుడే యిట్టిగానము ఘటింపగలదు. 'లోకమునందు ఐశ్వర్యము శోభ బలము మొదలగునవి గల ప్రాణులు నాయొక్క తేజోంశమువలన బుట్టినటుల దెలిసికొనుమని గీతావాక్యము కాన్పించుచున్నది. దేవతలయొక్కయు మనుజులయొక్కయు కోరికలను నిరంకుశముగ సిద్ధింపచేయగల సామర్థ్యముగూడ పరమేశ్వరునే దెలియచేయుచున్నది. [ఆదిత్య మండలమునందలి పురుషుడు ఉత్ అనునామముగలవాడు, సర్వపాపరహితుడు, ఋగాదులతని శరీరభాగములు, ఈధర్మములే చాక్షుషపురుషునియందుగూడ వినవచ్చుచున్నవి కనుక అదిత్యమండలపురుషుడు చాక్షుషపురుషుడొక్కరే యగుచున్నారు. ఈధర్మములే పరమేశ్వరునియందున్నట్లు శ్రుతి చెప్పుచున్నది. కనుక • నాదిత్యమండలాంతర్గతః పురుషుడు చాక్షుషపురుషుడు పరమేశ్వరుడుగూడ ధర్మసామ్యముచే నొక్కరే యగుచున్నారని తాత్పర్యము]

యత్తూక్తం హిరణ్యశ్మశ్రుత్వాదిరూపవత్త్వశ్రవణం పరమేశ్వరే నోపపద్యత ఇత్యత్ర బ్రూమః. స్యాత్పరమేశ్వరస్యాపీచ్ఛావశాన్మాయామయం రూపం సాధకానుగ్రహార్థం. "మాయా హ్యేషా మయా సృష్టా యన్మాం పశ్యసి నారద, సర్వభూతగుణైర్యుక్తం నైవం మాం జ్ఞాతుమర్హసీ"తి స్మరణాత్. అపి చ యత్ర నిరస్తసర్వవిశేషం పారమేశ్వరం రూపముపదిశ్యతే

అ॥ ఇక హిరణ్యశ్మశ్రుత్వాదిరూపము పరమేశ్వరుని యందు వర్తింపదను పూర్వపక్షమునకు సమాధానము చెప్పుచున్నారు.

ఛాందోగ్యమునందు వినబడుచున్న హిరణ్యశ్మశ్రుత్వాదిరూపము పరమేశ్వరునియందు సంభవింపదుగదా యనుయాక్షేపణమునకిట్లు సమాధానమును జెప్పుచున్నాము. (3) సాధకులగు భక్తుల ననుగ్రహించుటకై పరమేశ్వరునికిగూడ స్వేచ్ఛచే మాయాకల్పితమగు రూపము సంభవించురుగాక. 'జీయి నారదా' నన్ను యివ్వేరూపము గలవానిగా చూచుచున్నావో ఆరూపము నాచే సృష్టింపబడిన మాయచే కలుగుచున్నది. పృథివ్యప్తేజోవాయ్వాకాశాది భూతములయొక్క గుణములగు శబ్దస్పర్శాది గుణములతో నొప్పు కరచరణాదులతో గూడుకొనినవానిగ నన్ను దెలిసికొనతగదు.'' అనిపరమేశ్వరవాక్యము వినవచ్చుచున్నది. [అనగా పరమేశ్వరుని సోపాధికములగు రూపములు

హిరణ్యశ్మశ్రుత్వాది రూపముమాయకల్పితము.

భవతితత్రి శాస్త్రం 'అశబ్దమస్పర్శమరూపమవ్యయ' మిత్యాది. సర్వకారణత్వాత్తు వికారధర్మైరపి కైశ్చిద్విశిష్టః పరమేశ్వర ఉపాస్యత్వేన నిర్దిశ్యతే 'సర్వకర్మా సర్వకామస్సర్వగంధస్సర్వరస' (ఛాం 3-14-2) ఇత్యాదినా. తథా హిరణ్యశ్మశ్రుత్వాదినిర్దేశోఽపి భవిష్యతి।

మాయాకల్పితములని భావము.] (4) మరియు సర్వోపాధులం తొలగిన పరమేశ్వరుని నిరుపాధికరూప ముపదేశింపబడుచోట 'శబ్దము లేనిది, స్పర్శము లేనిది, రూపము లేనిది, వికారము లేనిది' యనుశాస్త్ర ముపయోగించును. సర్వకారణుడగుట వలన ఉపాసననిమిత్తము పరమేశ్వరుడు సర్వకర్మత్వ, సర్వకామత్వ సర్వగన్ధత్వ సర్వరసత్వాది కొన్ని కొన్ని వికార ధర్మములతో గూడుకొనియున్నట్లు నిర్దేశింపబడు చున్నాడు. [పరమేశ్వరుడు సోపాధికముగ నుపాస్యుడు నిరుపాధికముగ సాక్షాత్కార్యుడును అని ఆనందమయాధికరణారంభమున తెలియచేయబడిన రూపద్వయ మిచట జ్ఞాపకము చేయబడుచున్నది.] అదేతీరున హిరణ్యశ్మశ్రుత్వాది రూపముగూడ నిచట నిర్దేశింపబడుచున్నది.

అ॥ అటుపిమ్మట నాధారము వినబడుటచే ప్రకృతపురుషుడు పరమేశ్వరుడు గానేరడను పూర్వపక్షమునకు సమాధానము చెప్పబడుచున్నది.

యదప్యాధారశ్రవణాన్న పరమేశ్వర ఇతి. అత్రోచ్యతే-స్వమహిమప్రతిష్ఠస్యాప్యాధారవిశేషోపదేశ ఉపాసనార్థో భవిష్యతి సర్వగతత్వాద్బ్రహ్మణో వ్యోమవత్సర్వాంతరత్వోపపత్తేః. ఐశ్వర్యమప్యాదాశ్రవణమప్యధ్యాత్మాధిదైవతవిభాగాపేక్షముపాసనార్థమేవ. తస్మాత్పరమేశ్వర ఏవ అక్ష్యాదిత్యయోరంతరుపదిశ్యతే ।

---

(౫) అయినను ఆధారము వినవచ్చుటచే ప్రకృతపురుషుడు పరమేశ్వరుడు కాడనువిషయమున కిట్లు చెప్పుచున్నాము:

ఉపాసనార్థము సోపాధికరూపము.

పరమేశ్వరుడు సర్వగతుడు. ఆకాశము వలె సర్వవ్యాపి కనుక నతడు స్వమహిమయందే ప్రతిష్ఠితు డగుచున్నాడు కాని ఉపాసనాసౌలభ్యముకొరకాధారవిశేష ముపదేశింపబడుచున్నది. అదేరీతిని వినబడుచున్న ఐశ్వర్యముమేరగూడ నుపాసనముకొరకు చేయబడిన ఆధ్యాత్మిక అధిదైవిక విభాగము ననుసరించి పేర్కొనబడినది. అందువలన నేత్రములయందును సూర్యబింబమునందును నున్నట్లుల నిర్దేశింపబడినవాడు పరమేశ్వరుడే యగుచున్నాడు

భేదవ్యపదేశాచ్చాన్యః (సూ. 21)

అస్తి చాదిత్యాదిశరీరాభిమానిభ్యో జీవేభ్యోऽన్య ఈశ్వరోऽంతర్యామీ 'య ఆదిత్యే తిష్ఠన్నాదిత్యాదంతరో యమాదిత్యో న వేద యస్యాదిత్యశ్శరీరం య ఆదిత్యమంతరో యమయత్యేష త ఆత్మాంతర్యామ్యమృత' (బృ. 3-7-9) ఇతి శ్రుత్యంతరే భేద

అ॥ అంతశ్శబ్ద వాచ్యుడగువాడు జీవుడు కారాదా యనుశంకకు సమాధాన ముత్తరసూత్రమున చెప్పుచున్నారు.

భేదవ్యపదేశాత్ = ఆదిత్యాదిశరీరములయం దభిమానులగు జీవులకును వానియందుండు అంతర్యామియగు పరమేశ్వరునికి భేదము శ్రుతియందు చెప్పబడుటచేతనుగూడ అంతఃశబ్దవాచ్యుడు అన్యః = పరమేశ్వరు డగుమగాని జీవుడు కానేరడు.

(6) ఆదిత్యాదిశరీరములయం దభిమానముగల జీవులకంటె భిన్నుడు అంతర్యామియునగు పరమేశ్వరుడు మరియొకడున్నాడు. "ఎవ డాదిత్యునియందుండినను ఆదిత్యునికంటె నన్యుడో ఎవనిని ఆదిత్యుడు గుర్తెఱుంగడో, ఎవనికి ఆదిత్యుడు శరీరమో ఎవ్వడు అంతరుడై ఆదిత్యుని చలింపచేయుచున్నాడో, అతడే ఆత్మ అంతర్యామియు, మరణరహితుడు నగుచున్నాడు అని అంతర్యామిశ్రుతియందు జీవునికిని ఆత్మకును భేదము చెప్పబడుచున్నది. ఆశ్రుతియందు ఆదిత్యునికంటె నన్యుడు, అతనిని ఆదిత్యుడు గుర్తె

ఆదిత్యశరీరాభిమానికంటె ఈశ్వరుడు భిన్నుడు.

వ్యపదేశాత్. తత్ర 'హ్యాదిత్యాదంతరో యమాదిత్యో న వేదే'తి వేదితురాదిత్యాద్విజ్ఞానాత్మనో౽న్యో౽న్తర్యామీతి స్పష్టం నిర్దిశ్యతే. స ఏవేహాప్యంతరాదిత్యే పురుషో భవితుమర్హతి శ్రుతిసామాన్యాత్. తస్మాత్పరమేశ్వర ఏవేహోపదిశ్యత ఇతి సిద్ధం।

యుంగడు, అని దెలిసికొను జీవునికంటె నంతర్యామి అన్యుడని స్పష్టముగ నిర్దేశింపబడుచున్నది. [సూర్యుడుగూడ నొక జీవుడే. మనలను వలెనే అతనినిగూడి సర్వకార్యములయందు ప్రేరణచేయుచు పరమాత్మ అంతర్యామి స్వరూపమున నచట నున్నాడు. మనవలెనే సూర్యుడుగూడ తానొకజీవుడేయను భ్రమను పొందియున్నంతవర కాతడు తనయందున్న అంతర్యామిని గ్రహింపలేకున్నాడు. ఈస్థితియందు సూర్యుని యందలి జీవునికిని పరమాత్మకును భేదముగలదు. తనయందుండు జీవుడు నిజముగా జీవుడుగాడు పరమాత్మయేయని దెలిసినపుడే యా భేదముపోవును. ఈస్థాయిననుసరించి జీవునికిని అంతర్యామికి నిచట భేద ముపపాదింపబడుచున్నది.] శ్రుతులన్నిటికిని అర్థసామ్యముండుట వలన ఆదిత్యుని అంతరమున నుండువాడు పరమపురుషుడే కాదగును. అందువలన పరమేశ్వరుడే యిచట సిద్ధమగుచున్నాడు.

<u>అధికరణ సంక్షేపార్థము.</u> ఆదిత్యమండలమునందలి పురుషుడుపాసనాబలిమిచే నుత్కృష్టత నొందిన యొకపురుషుడని పూర్వపక్షము. ఆదిత్యమండలగతపురుషరూపమే చాక్షుష పురుషరూపమని శ్రుతి పలుకుచున్నది. పరమేశ్వరుడు రూపము లేనివాడు. ఆదిత్యపురుషునికి ఆశ్రయము వినవచ్చుచున్నది. పరమేశ్వరుడు ఆశ్రయము లేనివాడు. ఆదిత్యపురుషుని ఐశ్వర్యమునకు మేర కాన్పించుచున్నది. పరమేశ్వరైశ్వర్యము మేర లేనిది.

ఆదిత్యపురుషుడు పరమేశ్వరుడేయని సిద్ధాంతము. ఆదిత్యపురుషునికిని చాక్షుష పురుషునికిని సమాన ధర్మములగు నామము పాపరాహిత్యము మొదలగునవి పరమేశ్వర ధర్మములు కనుక నాపురుషుడు పరమేశ్వరుడు కావలెను. పరమేశ్వరుడు మాయామయు డగుటవలన రూపములు సంభవములగును. ఉపాసనార్థమాతనికి వికారధర్మము ఆధారము ఐశ్వర్యము మేర మొదలగునవి ఆపాదింపబడుచున్నవి. ఆదిత్యమండలాభిమానియగు జీవునికి ఆమండలము నందంతర్యామియై వర్తిలు పరమేశ్వరునికిని భేదము చెప్పబడుటచే జీవుడు పరమేశ్వరుడు కానేరడు.

---

(8) ఆకాశాధికరణము (22)

ఆ కా శా ధి క ర ణ ము

అ॥ పాపముచే నంటబడకుండుట మొదలగు నసాధారణ ధర్మధర్మసీముచే ఆదిత్యమండలమునందును నయనమునందును కాన్పించు పురుషుడు పరమేశ్వరుడేయని ఇచట వివరించుటచే ఆనందమయాధికరణారంభమున నుదాహరింపబడిన రూపద్వ యమున నొకటియగు నిర్విశేషరూపము పూర్వాధికరణమున నిశ్చయింపబడినది. ఉపాస్యమగు సోపాధికరూపముగూడ పరమేశ్వరుడే యని నిర్ణయము చేయవలసియున్నది. అందునిమిత్త మీయధికరణ మారంభింప బడుచున్నది.

విషయము - సర్వాణి హవా ఇమాని భూతాన్యాకాశః పరాయణమ్ ఛాం 1-9-1.

సంశయము - ఇచటి అకాశశబ్దము భూతాకాశపరమా? లేక పరబ్రహ్మపరమా? యని

పూర్వపక్షము - భూతాకాశపరమే యగుచున్నది.

సిద్ధాంతము - పరబ్రహ్మపరమగుచున్నది.

అవలోకనీయములగు శ్రుతులు :-

ఛాందో 1-9-1, 2 తై 2-7 ఛాం 18-14-1 తై 2-1 ఛాం 3-14-3 బృ 3-9-28 తై 3-6 నా 4-10-5 బృ 5-1.

విషయవాక్యము నందలి ఆకాశః = ఆకాశశబ్దము బ్రహ్మపదము;తత్ లింగాత్ =జగదుత్పత్తి స్థితిలయ చిహ్నము లచట కాన్పించుటచేత.

ఆకాశస్తల్లింగాత్ (సూ. 22)

ఛాందోగ్యే ఇదమామనంతి—'అస్యలోకస్య కాగతిరిత్యాకాశ ఇతి హోవాచ సర్వాణి హవా ఇమాని భూతాన్యాకాశాదేవ సముత్పద్యంత ఇత్యాకాశం ప్రత్యస్తం యంత్యాకాశో హ్యేవైభ్యో జ్యాయానాకాశః పరాయణ'మితి. (ఛాందో. 1-9-1)।

ఛాందోగ్యము 1-9-1 మంత్రమున నిటుల పఠింపబడుచున్నది. 'ఈ భూలోకమునకు ఆధారమెద్ది? యని శిలకుడను నొక బ్రాహ్మణుడడుగ, భూమి ఆకాశము నాశ్రయించి యున్నది; తెలియబడుచున్న భూతములన్నియు ఆకాశము వలననే పుట్టుచున్నవి; ఆకాశమునందే లయమగుచున్నవి; ఆకాశము వీని యన్నిటికంటెను పెద్దది; ఆకాశమే ఆధారము; అని జైవలి సమాధానము చెప్పెను. [ఛాందోగ్యము 1-9 యందలి యొకకథ నిచట అనుసంధానము చేసికొనవలెను. ఉద్గీథవిద్యాకుశలులగు శిలకుడు, దాల్భ్యుడు అను నిద్దరు బ్రాహ్మణులు జైవలి యను నొక రాజును ముగ్గురు కలసి ఉద్గీథవిచారణ చేసిరి. ఉద్గీథమునకు స్వరము స్వరమునకు ప్రాణము, ప్రాణమునకు అన్నము, అన్నమునకు ఉదకములు ఉదకములకు స్వర్గలోకము గతియని శిలకుని ప్రశ్నలకు దాల్భ్యుడుత్తరము నిచ్చెను. స్వర్గమునకు భూలోకము, భూలోకమునకు ఆకాశము గతియగుచున్న

తత్రసంశయః. కిమాకాశశబ్దేన పరం బ్రహ్మాభిధీయతే, ఉత భూతాకాశమితి. కుతస్సంశయః? ఉభయత్ర ప్రయోగ దర్శనాత్. భూతవిశేషే తావత్ప్రసిద్ధో లోకవేదయోరాకాశ శబ్దః. బ్రహ్మణ్యపి క్వచిత్ప్రయుజ్యమానో దృశ్యతే. యత్ర వాక్యశేషవశాదసాధారణగుణశ్రవణాద్వా నిర్ధారితం బ్రహ్మ భవతి యథా 'యదేష ఆకాశ ఆనందో న స్యా' దితి. (తై.2-7) 'ఆకాశో హ వై నామ నాపరూపయోర్నిర్వహితా తే యదంతరా తద్బ్రహ్మే' తి (ఛాం.8-14-1) చైవమాదౌ, అతస్సంశయః।

దనియు ఆకాశమే, సర్వభూతకారణ మగుచున్నదనియు జైబిలి తెలియచెప్పెను.]

ఇచట ఆకాశశబ్దముచేత, బ్రహ్మ చెప్పబడుచున్నదా? లేక భూతాకాశము చెప్పబడుచున్నదా? యను సంశయము కలుగుచున్నది. ఏలనన్న ఆకాశశబ్దము భూతాకాశమునందు బ్రహ్మమునందును ప్రయోగింపబడుచున్నట్లు కాన్పించుచున్నది. భూతమునం దాకాశశబ్దము వాడబడినట్లు లోకమునందును వేదములయందును సుప్రసిద్ధముగనున్నది. ఒకానొకప్పుడు బ్రహ్మపరముగగూడ వాడబడినట్లు కాన్పించుచున్నది. ప్రకరణమునందు శేషించిన వాక్యబలమువలనగాని, అసాధారణములగు గుణములు వినబడుటవలనగాని యాపదము బ్రహ్మమును చెప్పుచున్నట్లు నిర్ధారణ చేయబడుచున్నది. అదియెట్లనిన, "ఈ ఆకాశ మానందమే కానిచో", "ఆకాశ మనునది నామరూపములకు కర్తయగుచున్నది; ఆనామరూపములు దేనియందు గలవో అదిబ్రహ్మము' ఈ మొదలగు వాక్య

పూ.పక్షః కింపునరత్ర యుక్తం? భూతాకాశమితి, కుతః? తద్ధి ప్రసిద్ధతరేణ ప్రయోగేణ శీఘ్రంబుద్ధిమారోహతి. న చాయమాకాశశబ్ద ఉభయోస్సాధారణశ్శక్యో విజ్ఞాతుం. అనేకార్థత్వప్రసంగాత్. తస్మాద్బ్రహ్మణి గౌణ ఏవాకాశశబ్దో భవితుమర్హతి. విభుత్వాదిభిర్బహుభిర్ధర్మైస్సదృశమాకాశేన బ్రహ్మ భవతి. న చ ముఖ్యసంభవే గౌణార్థగ్రహణమర్హతి; సంభవతి చేహ ముఖ్యస్యైవాకాశస్య గ్రహణం।

ములయందు ఆకాశమునకు బ్రహ్మగుణములు వినబడుచున్నవి. అందువలన సంశయము కలుగుచున్నది.

పూ. పక్షి. ఇచట నేయర్థము యుక్తమగును? భూతాకాశమును గ్రహించుట యుక్తము. ఏలనన్న (1) అదియె యెక్కువ ప్రసిద్ధమగు ప్రయోగముచే శ్రీఘ్రముగ బుద్ధికి స్ఫురించుచున్నది. (2) ఈ ఆకాశశబ్దము భూతవిశేషమునందును బ్రహ్మమునందును సమానముగ ప్రయోగింపశక్యముగాదు. ఏలనన్న అప్పుడాకాశశబ్దమునకనేకార్థములను బోధించు దోషము సంభవించును. అందువలన ఆకాశశబ్దము బ్రహ్మమునందు గౌణముగ తగియుండును. (3) విభుత్వము మొదలగు ననేక ధర్మములవలన బ్రహ్మమాకాశసదృశమగుచున్నను నాపదమునకు ముఖ్యార్థము సంభవమగుచుండ గౌణార్థ గ్రహణము తగదు. ప్రకృతమున ఆకాశమునకు ముఖ్యార్థ గ్రహణము సంభవించుచున్నది.

మాధ్యమికః: నను భూతాకాశపరిగ్రహే వాక్యశేషో నోపపద్యతే 'సర్వాణి హవా ఇమాని భూతాన్యాకాశాదేవ సముత్పద్యంత' ఇత్యాదిః.।

పూ.పక్షీ: నైషదోషః. భూతాకాశస్యాపి వాయ్వాదిక్రమేణ కారణత్వోపపత్తేః. విజ్ఞాయతే హి —'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః ఆకాశాద్వాయుః వాయోరగ్ని' (తై 2-1) రిత్యాది. జ్యాయస్త్వపరాయణత్వే అపి భూతాంతరాపేక్షయోపపద్యేతే భూతాకాశస్య. తస్మాదాకాశశబ్దేన భూతాకాశస్య గ్రహణం।

మాధ్యమికుడు: భూతాకాశము నిచట గ్రహించిన వో "కాన్పించుచున్న యీభూతములన్నియు ఆకాశమువలననే బుట్టుచున్నవి యని వినబడు తరువాత వాక్యమిచట పొందు పడదు గదా.

పూర్వపక్షి: ఇది యొకదోషము కాదు. (4) 'ఆ యీ యాత్మవలన ఆకాశము పుట్టుచున్నది, ఆకాశమువలన వాయువు, వాయువువలన అగ్ని" యను తైత్తిరీయము 2-1 వ వాక్యమునందాకాశమువలన వాయ్వాది భూతములన్నియు బుట్టుచున్నట్లు వినబడుచున్నందున క్రమముగ భూతాకాశము గూడ వాయ్వాదులకు పరంపరకారణముగ తెలియవచ్చుచున్నది. (5) భూతాకాశమునకు మహత్త్వము, అధారత్వము గూడ నితరభూతములనుబట్టి సంభవించుచున్నవి. అందువలన ఆకాశశబ్దముచేత భూతాకాశమే గ్రహింపతగును.

సిద్ధాంతీ: ఇత్యేవం ప్రాప్తే బ్రూమః. ఆకాశ స్తల్లింగాత్. ఆకాశ శబ్దేనేహ బ్రహ్మణో గ్రహణం యుక్తం. కుతః? తల్లింగాత్. పరస్య హి బ్రహ్మణ ఇదం లింగం 'సర్వాణి హవా ఇమాని భూతాన్యాకాశాదేవ సముత్పద్యంత' ఇతి. పరస్మాద్ధి బ్రహ్మణో భూతానాముత్పత్తిరితి వేదాంతేషు మర్యాదా.

మాధ్యమికః: నను భూతాకాశస్యాపి వాయ్వాదిక్రమేణ కారణత్వం దర్శితం.।

సిద్ధాంతీ: సత్యం దర్శితం. తథాపి మూలకారణస్య బ్రహ్మణోఽపరిగ్రహేదాకాశాదేవేత్యవధారణం సర్వాణీతి చ భూతవిశేషణం

సిద్ధాంతి. ఇట్లు పూర్వపక్షము రాగా 'ఆకాశ స్తల్లిఙ్గాత్' అనుసూత్రముచే సమాధానము చెప్పుచున్నాము. ఆకాశశబ్దముచేత బ్రహ్మమును గ్రహించుట యుక్తము. ఏలనన్న బ్రహ్మముయొక్క చిహ్నము కాన్పించుచున్నది గనుక. "కాన్పించుచున్న యీభూతములన్నియు అకాశము వలననే ఉత్పన్నము లగుచున్నవి' యనునది పరబ్రహ్మము యొక్క లింగము. పరబ్రహ్మమునుండియే భూతము లుత్పన్నములగుచున్నవను నొకకట్టుబాటు వేదాంతములయందు కలదు.

మాధ్యస్థుడు: భూతాకాశముగూడ క్రమముగా వాయ్వాదులకు పరంపరా కారణమని చూపబడినదిగదా?

సిద్ధాంతి: నిజమె! చూపబడినది. (1) అయినను బ్రహ్మమును మూలకారణముగ గ్రహింపనిచో 'ఆకాశాదేవ'

నానుకూలం స్యాత్. తథా 'ఆకాశం ప్రత్యస్తంయంతీ 'తి బ్రహ్మలింగం 'ఆకాశో హ్యేవైభ్యో జ్యాయానాకాశః పరా

యనుచోట నిశ్చయార్థకమగు ఏవశబ్దమున్నూ భూతవిశేషణమగు సర్వాణియను పదమున్ను అనుకూలములుగావు.

బ్రహ్మముయొక్క మూలకారణత్వ మ్మాకాశమున వినబడుచున్నది.

[పై తైత్తిరీయ శ్రుతియందు ఆకాశవాయ్వగ్న్యాదులకు పూర్వపూర్వ ముత్తరోత్తరమునకు కారణముగ చెప్పబడుచున్నది. విషయవాక్యమునం దాకాశమునుండియె సర్వభూతము లుత్పన్నము లగుచున్నవని తెలియుచున్నది. కనుక ఏవ-దానినుండియే యనునిర్ధారణార్థకము సర్వాణి అన్నియు అను విశేషణార్థముగూడ బాధితములగును. భూతాకాశమునే యిచట పరిగ్రహించినచో బ్రహ్మమునకు చెప్పబడుచున్న సర్వభూతకారణత్వ మసాస్త మగును. 'ఈభూతములన్నియు' నని భూతము లన్నిటికిని బ్రహ్మము సాక్షాత్కారణముగ విషయవాక్యముచే నిరూపింపబడుచున్నది. అందువలననే 'ఆకాశాద్వాయుః వాయో రగ్నిః' మొదలగువాక్యమునకు ఆకాశస్వరూపుడగు బ్రహ్మమునుండి వాయువు, వాయుస్వరూపుడగు బ్రహ్మమునుండి అగ్నియు యిట్లు పూర్వపూర్వభూతస్వరూపుడగు బ్రహ్మమునుండి క్రమముగా నుత్తరోత్తర భూతముత్పన్నమగుచున్నది యని పైసృష్టివాక్యమున కర్థసమన్వయము చేయబడుచున్న[illegible] బ్రహ్మమె నామరూపాత్మకమగు సృష్టిగా నభివ్యక్తమ[illegible]

యణ'మితి చ జ్యాయస్త్వపరాయణత్వే. జ్యాయస్త్వం హ్యానాపేక్షికం పరమాత్మన్యేవైకస్మిన్నామ్నాతం 'జ్యాయాన్పృథివ్యా జ్యాయానంతరిక్షాజ్జ్యాయాన్ దివో జ్యాయానేభ్యో లోకేభ్య' ఇతి. (ఛాం3-14-3) ఇతి. తథా పరాయణత్వమపి పరమకారణత్వాత్పరమాత్మన్యేవోపపన్నతరం భవతి. శ్రుతిశ్చ—'విజ్ఞానమానందం బ్రహ్మ రాతేర్దాతుఃపరాయణ' (బృ8-1-28) మితి. అపి చాంతవత్త్వదోషేణ శాలావత్యస్య పక్షం నిందిత్వా అనంతం కించి

బ్రహ్మముయొక్క యితరలింగములు ఆకాశమునకు చెప్పబడుచున్నది.

యిందుకు కారణము (2) భూతముల యుత్పత్తిస్థానము బ్రహ్మలింగముగా చెప్పబడినట్లె 'ఆకాశమునందు భూతములు లయమును బొందుచున్నవని, భూతముల లయముగూడ నాకాశమునకు బ్రహ్మలింగముగ చెప్పబడినది. (3) 'వీనియన్నిటికంటె నాకాశము పెద్దది; అన్నిటికిని ఆకాశమాధారము, అని జాయస్త్వపరాయణత్వములు రెండు నాకాశమునకు బ్రహ్మలింగము లగుచున్నవి. "పృథివికంటె పెద్దది అంతరిక్షముకంటెను పెద్దది, స్వర్గముకంటెను పెద్దది; ఈ లోకము లన్నింటికంటెను పెద్దది" యని నిరపేక్షమగు మహత్త్వ మొకపరమేశ్వరునియందుమాత్రమే యున్నట్లు పఠింపబడుచున్నది. (4) సమస్తమునకు నాత్యంతిక కారణమగుటచే సర్వాధారత్వము పరమాత్మయందే యుండుట యుక్తతమము (5) విజ్ఞానము ఆనందము, బ్రహ్మము. ధనమునిచ్చువానికి అది పరాయణ మగుచున్నది యనిశ్రుతిగూడ గలదు. మరియు భూలోకమె యుద్గీథమున కంతమని తలంచు శాలా

ద్వక్తుకామేన జైవలినా ఆకాశః పరిగృహీతః; తం చాకాశముద్గీథే సంపాద్యోపసంహరతి —'స ఏష పరో వరీయానుద్గీథస్స ఏషోఽనంత'ఇతి. (ఛాం1-9-2) తచ్చానంత్యం బ్రహ్మలింగం।

యత్పునరుక్తం భూతాకాశం ప్రసిద్ధిబలేన ప్రథమతరం ప్రతీయత ఇతి అత్ర బ్రూమః. ప్రథమతరం ప్రతీతమపి తద్వాక్య శేషగతాన్ బ్రహ్మగుణాన్ దృష్ట్వా న పరిగృహ్యతే. దర్శితశ్చ బ్రహ్మణ్యాకాశశబ్దః 'ఆకాశో హవై నామ నామరూపయోర్నిర్వహితేతి' త్యాదౌ. తథాకాశపర్యాయవాచినామపి బ్రహ్మణి ప్రయోగో

వత్యుని పక్షము దుష్యమని నిందించి జైవలి అనన్తమగు దానిని చెప్పదలచి ఆకాశమును గ్రహించెను. 'అతడు ఉద్గీథము. అతడు గొప్పదానికంటె గొప్పవాడు. అతడనంతుడని ఆకాశము నుద్గీథమునందు బొందుపరచెను. ఇట్టి ఆనన్త్యము కూడ బ్రహ్మలింగము.

అ॥ స్వాభిప్రేతమగు సత్త్వమునిట్లు వివరించి ప్రతిపక్ష యుక్తుల కుత్తరమును చెప్పుచున్నారు.

ఆకాశశబ్దముచే సుప్రసిద్ధముగ మొట్టమొదట భూతాకాశము బుద్ధికి గోచరమగునని చెప్పిన వాదమునకిట్లు చెప్పుచున్నాము.(6) మొట్టమొదటనట్టుల స్ఫురించినను మిగిలిన వాక్యమునందున్న బ్రహ్మగుణములను చూచినంతనే భూతాకాశము గ్రహింప వీలులేదు. ఆకాశమే నామరూపములకు కర్త్రియని బ్రహ్మమునందుగూడ ఆకాశశబ్ద ప్రయోగము చూపబడినది. అటులనే ఆకాశశబ్ద పర్యాయపదములుగూడ

దృశ్యతే— 'ఋచో అక్షరే పరమే వ్యోమన్ యస్మిన్ దేవా అధివిశ్వే నిషేదుః' (ఋ. సం. 1-164-39) 'సైషా భార్గవీ వారుణీ విద్యా పరమే వ్యోమన్ ప్రతిష్ఠితా' (తై. 3-6) 'ప్రాణో బ్రహ్మ ఓం కం బ్రహ్మ ఖం బ్రహ్మ (ఛాం. 4-10-5) ఖం పురాణ' (బృ. 5-1-) మితి చైవమాదౌ. వాక్యోపక్రమేఽపి వర్తమానస్యాకాశశబ్దస్య వాక్యశేషవశాద్యుక్తా బ్రహ్మవిషయత్వావధారణా. 'అగ్నిరధీతేఽనువాక' మితి హి వాక్యోపక్రమగతోఽప్యగ్నిశబ్దో మాణవకవిషయో దృశ్యతే. తస్మాదాకాశశబ్దం బ్రహ్మేతి సిద్ధమ్।

బ్రహ్మమునందు వాడబడుట కాన్పించుచున్నది. "ప్రకృష్టము అక్షరమునగు నాకాశమునందు అనగా కూటస్థమగు బ్రహ్మమునందు సమస్త వేదములును గలవు. దానినే దేవతలందరు నధిష్ఠించియున్నారు." "ఆ యీ భార్గవీ వారుణీ విద్య పరమగు వ్యోమమునందు అనగా బ్రహ్మమునందు ప్రతిష్ఠితమయినది." "జలము బ్రహ్మము, ఆకాశము బ్రహ్మము" 'ఆకాశము పురాణము' ఈ మొదలగు వాక్యములందు ఆకాశ శబ్ద పర్యాయపదములగు వ్యోమ ఖం, అనునవి బ్రహ్మపరముగ ప్రయోగింపబడినవి. ఆకాశశబ్దము వాక్యారంభమందున్నను, తరువాత వాక్యబలముచేనది బ్రహ్మవిషయమే యగుచున్నదని నిశ్చయించుట యుక్తము. 'అగ్ని అనువాకమును చదువుచున్నాడు' అనువాక్యమునందలి అగ్నిశబ్దము వాక్యారంభమందున్నను బ్రహ్మచారిపరముగ గ్రహింపబడుచున్నది. అందువలన ఆకాశశబ్దము బ్రహ్మమే యని సిద్ధమగుచున్నది. 22

<u>అధికరణ సంక్షేపార్థము :</u> విషయ వాక్యమునందలి యాకాశ శబ్దము భూతాకాశమున సుప్రసిద్ధము. ఒకేపదమున కనేకార్థముల గ్రహించుట యొకదోషము. ముఖ్యార్థము కుదురుచుండ గౌణార్థమును గ్రహించకూడదు. ఆకాశము వాయ్వాదులకు కారణమగుటవలన విషయవాక్యార్థము సమన్వయమగుచున్నది. ఆకాశమునకు మహత్త్వముగూడ కాన్పించుచున్నది. కనుక ఆకాశశబ్దమిచట భూతాకాశపరముగ గ్రహింపనగును. ఇది పూర్వపక్షవాదము. ఇందుకు సిద్ధాంతి సమాధానము. బ్రహ్మమును మూలకారణముగ గ్రహింపనిచో ఏవ సర్వాణి యను రెండు పదములు నిరర్థకములగును. భూతముల లయకారణము బ్రహ్మము కాని ఆకాశముకాదు. జ్యాయస్త్వపరాయణత్వములుగూడ బ్రహ్మమునందే గలవు. బ్రహ్మము సర్వమున కాత్యంతిక కారణము. అయ్యది విజ్ఞానందాదులకు పరాయణము. శైవిలి ఆనన్త్యమును చెప్పగోరి ఆకాశపదమును గ్రహించెను. వాక్యశేషమునుబట్టి ఆకాశము బ్రహ్మమే యగుచున్నది. ఆకాశపదము అద్దాని పర్యాయపదములుగూడ బ్రహ్మపరముగ వాడబడుచున్నవి. కనుక ఆకాశశబ్దము బ్రహ్మపరమగుచున్నది.

(9) ప్రాణాధికరణమ్ (సూ. 23)

ప్రాణాధికరణము

అ. పూర్వాధికరణమున ఛాందోగ్య ముద్గీథ ప్రకరణమున వినవచ్చుచున్న ఆకాశశబ్దము బ్రహ్మపరమని నిర్ధారణ చేయబడినది. తరువాత ఖండమున వినబడు ప్రాణశబ్దార్థము గూడ నీవిధముగనే యీ యధికరణమున విచారింపబడుచున్నది. కురుదేశములలో నొకకాలమునజరిగిన యాగమునం దుద్గాతృగణము గానముచేయుచున్న ప్రస్తావ స్తవ ప్రతిహారములకు విషయములగు దేవతలను దెలియక చేయుగానము నిష్ప్రయోజనము గనుక ఉషస్తియను అపరనామముగల చాక్రాయణుడు సామవేద కుశలుడగుటంజేసి యా దేవతల దెలియజెప్పెను. చాక్రాయణుడు చెప్పిన ప్రస్తావ దేవతా విషయమగు వాక్యమిచట విషయవాక్యమగుచున్నది. ప్రస్తావ స్తవ ప్రతిహారములనునవి సామభక్తి విశేషములు. భక్తియన విభాగము.

విషయ వాక్యము - సర్వాణి హ వా ఇమాని భూతాని ప్రాణమేవాభిసంవిశన్తి ప్రాణమభ్యుజ్జిహతే సైషా దేవతా ప్రస్తావమన్వాయత్తా - (ఛాం 1-11-4 5).

సంశయము - ఇచట వినబడు ప్రాణశబ్దము వాయు వికారమా? లేక బ్రహ్మమా?

పూర్వపక్షము - వాయువికారమే ప్రాణశబ్దార్థము.

సిద్ధాంతము - బ్రహ్మపరము.

అత ఏవ ప్రాణః (సూ. 23)

ఉద్గీథే — 'ప్రస్తోతర్యా దేవతా ప్రస్తావమన్వాయత్తే' త్యుపక్రమ్య శ్రూయతే 'కతమా సా దేవతేతి ప్రాణ ఇతి హోవాచ సర్వాణి హవా ఇమాని భూతాని ప్రాణమేవాభిసంవిశంతి. ప్రాణమభ్యుజ్జిహతే. సైషా దేవతా ప్రస్తావమన్వాయత్తేతి. (ఛా1-114)।

'అవలోకనీయయులగు ప్రమాణవాక్యములు -

ఛాం. 1-11-4, 5; ఛాం. 6-5-2; బృ. 4-4-18. శ. బ్రా. 10-3-3-6. ఛాం. 1-11-5; కౌ. 3-3.

అతః ఏవ = సర్వభూతముల ఉత్పత్తి హేతుత్వము మొదలగు బ్రహ్మలింగములు కాన్పించుటచే ప్రస్తోతర్యా దేవతా యను ఛాందోగ్య ఉద్గీథ ప్రకరణమున కాన్పించు ప్రాణః = ప్రాణశబ్దము బ్రహ్మపరము గాని వాయుపరము గాదు.

ఉద్గీథప్రకరణము "ఓయి ప్రస్తోత! ఏ దేవత ప్రస్తావమను సామభక్తిని ఉపాస్యరూపమున వ్యాపించియున్నది? యని యుషస్తిప్రశ్నతో నుపక్రమింపబడినది. తరువాత నిట్లు వినవచ్చుచున్నది. 'మీరు నన్ను అడిగిన యా దేవత యెద్ది? [యని ప్రస్తోత ఉషస్తిని అడిగెను. ఇందు కుషస్తి] సమాధానమిట్లు చెప్పెను. ప్రాణమే ఆ దేవత. ఈ భూతములన్నియు ప్రళయమునందు ప్రాణమునే ప్రవేశించుచున్నవి,

తత్ర సంశయనిర్ణయౌ పూర్వవదేవ ద్రష్టవ్యౌ. 'ప్రాణబంధనం హి. సోమ్య మనః (ఛాం6-8-2) ప్రాణస్య ప్రాణ' (బృ 4-4-18) మితి చైవమాదౌ బ్రహ్మవిషయః ప్రాణశబ్దో దృశ్యతే; వాయువికారే తు ప్రసిద్ధతరో లోకవేదయోరత ఇహ ప్రాణశబ్దేన కతరస్యోపాదానం యుక్తమితి భవతి సంశయః।

పూ.పక్షి: కిం పునరత్ర యుక్తం? వాయువికారస్య పంచవృత్తేః ప్రాణస్యోపాదానం యుక్తం. తత్ర హి ప్రసిద్ధతరః ప్రాణశబ్ద ఇత్యవోచామ.।

ప్రాణము నాధారము చేసికొనియె పుట్టుచున్నవి. 'ఈ దేవతయె ప్రస్తావభక్తిని వ్యాపించి యుపాసింపబడుచున్నది.'

విషయ సంశయములు.

ఈ వాక్యమునందు సంశయ నిర్ణయములు పూర్వాధికరణము నందువలెనే యని తెలియదగును. "ఓయి ప్రియదర్శనా! మనశ్శబ్దోపలక్షితుడగు జీవుడు ప్రాణశబ్దోపలక్షితమగు బ్రహ్మమునందున్నవాడు. వాయువికారమగు ప్రాణమునకు ప్రాణమువంటిది బ్రహ్మము". ఈ మొదలుగాగల శ్రుతులయందు ప్రాణశబ్దము బ్రహ్మపరముగ కాన్పించుచున్నది. లోకమునందు వేదములయందును ప్రసిద్ధతరముగ నాశబ్దము వాయువికారమును తెలియజేయుచున్నది. అందువలన ప్రాణశబ్దముచే నీరెంటిలో దేనిని గ్రహింపవలయునని సందేహము కలుగుచున్నది.

పూర్వపక్షి: ఈ రెంటిలో దేనిని గ్రహించుట యుక్తమనగా ప్రాణశబ్దముచే ప్రాణాపాన వ్యానోదాన సమానములను నయిదు రూపములనున్న వాయువికారమునే

మాధ్యమికః: నను పూర్వవదిహాపి తల్లిఙ్గాద్బ్రహ్మణ ఏవ గ్రహణం యుక్తం. ఇహాపి హి వాక్యశేషే భూతానాం సంవేశనోద్గమనం పారమేశ్వరం కర్మ ప్రతీయతే.

పూ. పక్షీ : న. ముఖ్యేఽపి ప్రాణే భూతసంవేశనోద్గమనస్య దర్శనాత్. ఏవం హ్యామ్నాయతే — 'యదా వై పురుషః స్వపితి ప్రాణం తర్హి వాగప్యేతి ప్రాణం చక్షుః ప్రాణం శ్రోత్రం ప్రాణం మనః, స యదా ప్రబుధ్యతే ప్రాణాదేవాధి పునర్జాయంత' (శ-బ్రా 10-3-36) ఇతి. ప్రత్యక్షం చైతత్—

గ్రహించుట యుక్తము. (1) ప్రాణశబ్దమద్దానియం దెక్కువ ప్రసిద్ధమని చెప్పియుంటిమిగదా!

మాధ్యమికుడు: అంతరధికరణమునందువలెనే యిచట గూడ బ్రహ్మమును చూపించు లింగములు కాన్పించుచుండుటవలన బ్రహ్మను గ్రహించుటయే యుక్తముకాదా? తరువాత వచ్చు వాక్యమున భూతములయొక్క ఉత్పత్తి భంగములు పరమేశ్వరునికి సంబంధించినట్లు కాన్పించుచున్నవి.

పూర్వపక్షి: అటులకాదు. (2) భూతముల జన్మలయములు ముఖ్య ప్రాణమునందు జరుగుచున్నటుల కాన్పించుచున్నవి. శ్రుతిలో నిటుల చెప్పబడుచున్నది. 'జీవుడు నిద్రించునపుడు నిశ్చయముగా ప్రాణమునందు వాగింద్రియము లయమును చెందును. చక్షుస్సు, శ్రోత్రము మనస్సుగూడ ప్రాణమునందే లయమగుచున్నవి. జీవుడు

స్వాపకాలే ప్రాణవృత్తావపరిలుప్యమానాయామింద్రియవృత్తయః పరిలుప్యంతే, ప్రబోధకాలే చ పునః ప్రాదుర్భవంతీతి. ఇంద్రియసారత్వాచ్చ భూతానామవిరుద్ధో ముఖ్యేऽపిప్రాణే భూతసంవేశనోద్గమనవాదీ వాక్యశేషః. అపి చాదిత్యోऽన్నం చోద్గీథప్రతిహారయోర్దేవతే ప్రస్తావదేవతాయాః ప్రాణస్యానంతరం నిర్దిశ్యేతే. న చ తయోర్బ్రహ్మత్వమస్తి; తత్సామాన్యాత్ప్రాణస్యాపి న బ్రహ్మత్వమితి. ।

మేల్కొనినపుడు, తిరిగి ప్రాణమునుండియే ఇవియన్నియు బయలు వెడలుచున్నవి.' నిద్రయందు ప్రాణవృత్తి లోపింపకుండుటయు, యింద్రియవృత్తులు లోపించుటయు నిద్రనుంచి మేల్కొనినపుడు అవి తిరిగి బయలువెడలుటయు ప్రత్యక్షము. ఇంద్రియములన్నియు పంచీకృతభూతముల సారములు. [ఇంద్రియములు ప్రాణమునందు ప్రవేశించుచున్న వనుటచేత భూతములే ప్రవేశించినటుల చెప్పతగును] కనుక భూతములె ప్రాణమునందు ప్రవేశోద్గమనములు చేసినవని వాక్యశేషమునందు చెప్పుట విరోధముకాదు. మఱియు ప్రస్తావమునకు ప్రాణమునకు దేవతయని మున్ముందు చెప్పి తరువాత నుద్గీథమున కాదిత్యుడు దేవతయనియు ప్రతిహారమున కన్నము దేవతయనియు నిర్దేశించుచున్నది. అన్నమునకును అదిత్యునకును బ్రహ్మత్వము లేదుగదా! అన్నాదిత్యులతో సమానమగుటంజేసి ప్రాణమునకుకూడ బ్రహ్మత్వము లేదు,

సిద్ధాంతీ: ఏవం ప్రాప్తే సూత్రకార ఆహ-అత ఏవ ప్రాణ ఇతి. తల్లింగాదితి పూర్వసూత్రే నిర్దిష్టమత ఏవ తల్లింగాత్ప్రాణశబ్దమపి పరంబ్రహ్మ భవితుమర్హతి. ప్రాణస్యాపి హి బ్రహ్మలింగసంబంధ శ్రూయతే 'సర్వాణి హ వా ఇమాని భూతాని ప్రాణమేవాభిసం విశంతి ప్రాణమభ్యుజ్జిహతే' ఇతి. (ఛాం1-11-5-) ప్రాణనిమిత్తౌ సర్వేషాం భూతానాముత్పత్తిప్రలయౌ ఉచ్యమానౌ ప్రాణస్య బ్రహ్మతాం గమయతః. ।

మాధ్యమికః : నమూక్తం ముఖ్యప్రాణ పరిగ్రహేఽపి సంవేశనోద్గమనమవిరుద్ధం స్వాపప్రబోధయోర్దర్శనాదితి. ।

సిద్ధాంతి: పూర్వపక్షమిట్లు సంప్రాప్తముకాగా సూత్ర కారులు "అత ఏవ ప్రాణః" అను సూత్రమును చెప్పిరి. "తల్లింగాత్" అని పూర్వసూత్రనిర్దిష్టమైన హేతువాక్య మిచట నధ్యాహారము చేయవలెను. ఎందువలన ననగా (1) బ్రహ్మలింగములు కాన్పించుటచేత ప్రాణశబ్దముగూడ బ్రహ్మపరము కాతగును అని అర్థము. ప్రాణమునకుగూడ బ్రహ్మలింగసంబంధమును 'ఈ భూతములన్నియు ప్రాణము నే ప్రవేశించుచున్నవి. అచటనే పుట్టుచున్నవి.' యని శ్రుతి చెప్పుచున్నది. ప్రాణమే కారణముగా చెప్పబడుచున్న సర్వ భూతముల ఉత్పత్తిప్రలయములు ప్రాణము బ్రహ్మమని తెలియజేయుచున్నవి.

మాధ్యమికుడు : సుషుప్తిప్రబోధములయందు ప్రాణము లోపింపక ఇంద్రియము లద్దానియందు లయమగుటయు తిరిగి ఉత్పన్నమగుటయు కాన్పించుచున్నందున ముఖ్యప్రాణమును

సిద్ధాంతీ : అత్రోచ్యతే — స్వాపప్రబోధయోరింద్రియాణామేవ కేవలానాం ప్రాణాశ్రయం సంవేశనోద్గమనం దృశ్యతే, న సర్వేషాం భూతానాం; ఇహతు నేంద్రియాణాం సశరీరాణాం చ జీవావిష్టానాం భూతానాం 'సర్వాణి హ వా ఇమాని భూతానీ' తి శ్రుతేః. యదాపి భూతశ్రుతిర్మహాభూతవిషయా పరిగృహ్యతే. తదాపి బ్రహ్మలింగత్వమవిరుద్ధం.।

పరిగ్రహించినను, ఉత్పత్తిప్రలయములు విరుద్ధములు గావనీ చెప్పబడెనుగదా?

సిద్ధాంతి : ఇందుకు సమాధానము చెప్పబడుచున్నది. సుషుప్తి ప్రబోధములయందు యింద్రియములకు మాత్రమే ప్రాణమునందుత్పత్తిప్రలయములున్నట్లున్నది గాని భూతముల

సర్వభూతమను శబ్దము బ్రహ్మలింగము.

కన్నిటికినియున్నట్లు కాన్పించుట లేదు. ప్రకృతశ్రుతియందన్ననో, యింద్రియములతోను, శరీరములతోగూడి జీవత్వమును బొందిన సర్వభూతముల యుత్పత్తిప్రలయములు చెప్పబడుచున్నవి. "ఈ భూతములన్నియు" అనిగదా శ్రుతి చెప్పుచున్నది. (2) ఒకవేళ నీశ్రుతియందు వినవచ్చుచున్న భూతశబ్దము జీవపరముగా గాక పృథివ్యాది మహాభూతపరముగా గ్రహించినను అది బ్రహ్మలింగమగుట విరుద్ధముకాదు. [ఆ యీ ఆత్మనుంచి ఆకాశాదిపంచభూతము లుత్పన్నములగుచున్నట్లు తైత్తిరీయక 2-1 యనువాకము చెప్పుచున్నది.]